



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






సంపుటి: 04 సంచిక: 210 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 09 సోమవారం సెప్టెంబరు 2024 పేజీలు: 13 వెల: రూ. 6/-




# కొంప ముంచిన వరద?

> పత్తికుంట చెరువు పది ఎకరాల విస్తీర్ణంలో సర్వే నెంబర్ 127లో పరిధిలో కొన్ని దశాబ్దాలుగా విస్తరించి ఉంది. అయితే ఆ తరువాత కాలంలో కబ్జాదారులకు వంతపాడుతున్న కొందరు అధికారలు చెరువుకు సంబంధించి ప్రైమరీ నోటిఫికేషన్ లో ఐదు ఎకరాలు మాత్రమే చూపించారు. దీనిపై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తే మరోసారి పూర్తి విస్తీర్ణం పదిఎకరాల లెక్కలు బయటకు తీసారు. ఇప్పుడు పది ఎకరాలు చెరువు కాస్త కేవలం ఐదు ఎకరాలు మాత్రమే ఉంది. మిగతా ప్రాంతంలో ఏకంగా ఎప్ టిఎల్ పరిధిలో అడ్డగోలుగా నిర్మాణాలు చేపట్టారు. ఈ చెరువు ఎఫ్ టిఎల్ పరిధిలో నిర్మించిన ఎస్ ఆర్ జూనియర్ కాలేజి వివాదంగా మారింది.

**ప్రమాదంలో 500 మంది విద్యార్థుల జీవితాలు**

**ఎఫ్‌టిఎల్ పరిధిలో ఎస్ఆర్ జూనియర్ కాలేజ్**

**పది ఎకరాల విస్తీర్ణంలో పత్తికుంట చెరువు**

**వెలుగులోకి అక్రమ నిర్మాణాలు**

**ఐదు ఎకరాల్లో అడ్డగోలు నిర్మాణాలు**

**భూమి నుండి సెల్లార్‌లోకి ఉబికి వస్తున్న వరద నీరు**

**సీజ్ చేసిన అధికారులు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 8** హైడ్రా దెబ్బకు అడ్డగోలు ఆక్రమణలు, హద్దుమీరిన నిర్మాణాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ప్రకృతికి కూడా హైడ్రాకు అండగా ఉంటుంది అన్నట్లుగా వర్షాల ప్రభావంతో చెరువులను ఆక్రమించి కట్టిన నిర్మాణాలు బయటపడుతున్నాయి. తాజాగా నిజాంపేట్ లోని పత్తికుంట చెరువుకు చెందిన ఎఫ్‌టిఎల్ పరిధిని సైతం ఆక్రమించిన కబ్జాబాబులు ఏకంగా బహులంతస్తుల

మిగతా 2లో

# మళ్లీ భారీ వర్షాలు..

**5 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్**

**వాతారవరణ కేంద్రం హెచ్చరిక**



ల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకూ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

2

## రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్ విష ప్రచారం

**బుద్ధి తెచ్చుకొని, అసత్య ప్రచారాలు మానుకోండి**

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

2



## పేరుకేమో ప్రజా ప్రభుత్వం.. కూల్చేదేమో నిరుపేదల ఇళ్లు..

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



హైడ్రా పేరుతో నిరుపేదల ఇళ్లు కూల్చడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. పేరుకేమో ప్రజా ప్రభుత్వం కూల్చేదేమో నిరుపేదల ఇళ్లు అని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) ద్వారా స్పందించిన కేటీఆర్.. ఓ వీడియోను షేర్ చేశారు.

2


## ఇప్పటికే నివాసం ఉంటే ఆ ఇళ్లను కూల్చబోం

**కొత్త నిర్మాణాలు చేపడితే కచ్చితంగా కూల్చివేస్తాం**

**ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో భూములు కొనుగోలు చేయొద్దు**

**హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్**

2



అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకుంది. చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలో కొత్తగా నిర్మాణ దశలో ఉన్న నివాసాలు, నిర్మాణాలను మాత్రమే కూల్చివేస్తున్నాయని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు.

# 'ఖాకీ'ల్లో కలవరం !

**ఖాకీల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న ఉన్నతాధికారులు**

**రాజకీయ వర్గపోరుకు గద్వాల్ సీఐ బలి**

**అక్రమ సంబంధాలపై మరో ఎస్పైపై చర్యలు**

**పేకాట స్థావరంపై దాడిలో చేతివాటం ప్రదర్శించిన మరో ముగ్గురిపై వేటు**

**ఉమ్మడి జిల్లాలో హాట్ టాపిక్‌గా ఖాకీల వ్యవహారం**




**మహబూబ్ నగర్, సెప్టెంబర్ 8** వరుస ఘటనలు ఆ జిల్లాలో పోలీసులను కలవరపెడుతున్నాయి. కేవలం 15రోజుల వ్యవధిలోనే ఐదుగురు సిబ్బందిపై చర్యలు తీసుకోవడం సంచలనంగా మారింది. ఇల్లీగల్ వ్యవహారాలు, రాజకీయ జోక్యానికి ఖాకీలు బలవుతున్నారు. దీంతో ఆ జిల్లాలో పోలీసులకు ఎప్పుడూ ఏ ఉపద్రవం ముంచుకోస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. మరోవైపు ఖాకీల లీలలపై జిల్లా ప్రజల్లో తీవ్ర చర్చలు నడుస్తున్నాయి. ఉమ్మడి పాలమూరు జిల్లాలో జోగుళాంబ గద్వాల్ జిల్లా పోలీసుల వ్యవహారం సంచలనంగా మారింది. ఎప్పుడూ ఎదో అంశంలో కీలకంగా వ్యవహరిస్తూ వార్తలోకి ఎక్కుతున్నారు. ఇటీవలే పోలీస్ ఉన్నతాధికారుల చర్యలు గద్వాల్ ఖాకీల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తున్నాయి. అయితే అనవసర రాజకీయ వ్యవహారాలు, ఇల్లీగల్ దందాల్లో జోక్యం చేసుకుంటుడంతో విచారణలు అనంతరం చర్యలు తప్పడం లేదు. జిల్లాలోని ఉండవల్లి సమీపంలో పేకాట స్థావరంపై దాడిచేసిన పోలీసులు చేతివాటం ప్రదర్శించారు. స్వాధీనం చేసుకున్న నగదులో కొంత మాత్రమే చూపించారని ఆరోపణలు వినిపించాయి. పేకాట స్థావరంపై దాడి అనంతరం నగదుతోపాటు బంగారు ఆభరణాలు లాక్కున్నారని ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. దీంతో రహస్యంగా అంతర్గత విచారణ చేసిన అనంతరం గత నెల 21వ తేదీన వారిపై చర్యలు తీసుకున్నారు. స్పెషల్

మిగతా 2లో

# బాలికపై దారుణం

**20 రోజులుగా హోటల్ గదిలో బంధించి లైంగిక దాడి**



హైదరాబాద్‌లోని నారాయణగూడలో దారుణం చోటుచేసుకుంది. నిర్మల్ జిల్లాకు చెందిన ఓ బాలికను ఓ హోటల్ గదిలో బంధించి 20 రోజులుగా లైంగికంగా దాడి చేశాడు. బాలికపై జరుగుతున్న అఘాయిత్యం గురించి తెలుసుకున్న షీటీమ్స్ సిబ్బంది ఆదివారం సాయంత్రం బాలికను రక్షించడంతో విషయం వెలుగులోకి వచ్చింది.

2

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## పేరుకేమో ప్రజా ప్రభుత్వం.. కూల్చేదేమో నిరుపేదల ఇళ్లు..

హైదరాబాద్: హైడ్రా పేరుతో నిరుపేదల ఇళ్లు కూల్చడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. పేరుకేమో ప్రజా ప్రభుత్వం కూల్చేదేమో నిరుపేదల ఇళ్లు అని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) ద్వారా స్పందించిన కేటీఆర్.. ఓ వీడియోను షేర్ చేశారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ సున్నం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న హైడ్రా అధికారులు కూల్చివేశారు. సున్నం చెరువు వద్ద పేదల ఇల్లు కూలగొట్టి సామాను బయటపడేయడంతో వర్షంలో తడుస్తూ రేకులు అడ్డం పెట్టుకుని నిరుపేదల తలదాచుకున్నారు. ఈ హృదయ విదారక ఘటనకు సంబంధించిన వీడియోను కేటీఆర్ తన ట్విట్టర్ (ఎక్స్) ఖాతాలో పోస్టు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ చుట్టుపక్కల 40 వేల డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మించిందని కేటీఆర్ గుర్తుచేశారు. ఆ ఇళ్లను వెంటనే పేదలకు అందజేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని విజ్ఞప్తి చేశారు. అప్పుడు ఇలాంటి హృదయ విదారక ఘటనలను చూసే పరిస్థితి రాదని అన్నారు. మానవ పునరావాస విధానాలతో బయటకు రావాలని.. ప్రజలకు న్యాయం చేయాలని సూచించారు.

## బాలికపై దారుణం

హైదరాబాద్ : హైదరాబాద్‌లోని నారాయణగూడలో దారుణం చోటుచేసుకుంది. నిర్మల్ జిల్లాకు చెందిన ఓ బాలికను ఓ హోటల్ గదిలో బంధించి 20 రోజులుగా లైంగికంగా దాడి చేశాడు. బాలికపై జరుగుతున్న అఘాయిత్యం గురించి తెలుసుకున్న షీటీమ్స్ సిబ్బంది ఆదివారం సాయంత్రం బాలికను రక్షించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. నిజామాబాద్ జిల్లా భైంసాకు చెందిన ఓ బాలికకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక యువకుడు పరిచయమయ్యాడు. అతని ట్రాప్‌లో చిక్కుకున్న బాలికకు పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి హైదరాబాద్‌కు రప్పించాడు. నారాయణగూడలోని ఓ లాడ్జికి తీసుకెళ్లాడు. అక్కడే బంధించి 20 రోజులుగా లైంగికంగా దాడికి పాల్పడ్డాడు. బాలిక ఎట్టకేలకు యువకుడి కళ్లుగప్పి ఫోన్ ద్వారా తల్లిదండ్రులకు వాట్సాప్‌లో లొకేషన్ షేర్ చేసింది. దీంతో బాలిక తల్లిదండ్రులు హుటాహుటిన హైదరాబాద్ చేరుకుని షీ టీమ్స్‌ను ఆశ్రయించారు. నారాయణగూడలోని హోటల్‌లో బాధితురాలి లొకేషన్ గుర్తించిన పోలీసులు, షీ టీమ్స్ ఘటనాస్థలికి చేరుకుని బాలికను రక్షించారు. యువకుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. నిందితుడిపై క్రిమినల్ కేసు నమోదు చేశారు.

## రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్ విష ప్రచారం

హైదరాబాద్: రుణమాఫీ, రైతు భరోసాపై స్పష్టమైన విధానంతో ముందుకెళ్తున్నామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అమలు చేసిన వడ్డీమాఫీ పథకాన్ని ప్రస్తావించే ధైర్యంలేక తమ ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీపై అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తూ రైతులను ఆందోళనకు గురిచేస్తున్నారని బీఆర్ఎస్ నేతలపై తుమ్మల మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీపై బీఆర్ఎస్ నేతలు చేసిన విమర్శలను మంత్రి తుమ్మల తిప్పికొట్టారు. రుణమాఫీపై బీఆర్ఎస్ నేతలు అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. '2018లో రుణమాఫీ అమలుకు కూడా కుటుంబమే యూనిట్?గా తీసుకున్నారని దాని నిర్ధారణకు ప్రాతిపదిక ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారం ప్రకారమని చెప్పినప్పటకీ ప్రామాణికంగా తీసుకున్నది రేషన్ కార్డు కాదని చెప్పగలరా అని తుమ్మల ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో కేవలం సగంమందికే ఇచ్చి, 20.84 లక్షల మందికి ఎగ్గొట్టిన విషయం నిజం కాదా? అని తుమ్మల విమర్శించారు. బోడిగుండును, మోకాలికి ముడివేసే పెద్దలు రుణమాఫీ కాకపోవడానికి 31 కారణాలు అని చెబుతున్నారన్నారని అసహనం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరికి సమాచార పత్రం ఇచ్చి, అందులో కారణం పేర్కొని, వాటిని సరిదిద్దే విధంగా చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ నాయకుల మాదిరిగా తప్పించుకునే ప్రయత్నం చేయడంలేదని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో 2018లో రుణమాఫీ కాని 20 లక్షల మంది రైతుల పేర్లను తాము ఇవ్వగలమని తుమ్మల పేర్కొన్నారు. రుణమాఫీ 2024 పథకం అమల్లో ఉందని గత ప్రభుత్వంలా ఐదేళ్లు చేయమని ఈ పంట కాలంలోనే పూర్తి చేస్తామని తుమ్మల స్పష్టం చేశారు. ఆగస్టు 15వ తేదీకల్లా ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన, సరియైన వివరాలు ఉన్న రూ.2 లక్షలలోపు రుణం ఉన్న అన్ని ఖాతాలకు రుణమాఫీ వర్తింపచేశామని తెలిపారు. గత రైతుబంధులో రూ.25వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారని రైతుల్లో అభిప్రాయం వ్యక్తమైందన్నారు. అందువల్లనే మరింత పకడ్బందిగా పంట వేసినవారికి, కౌలు రైతులకు, సాగులో ఉన్న భూమికే రైతుభరోసా వర్తింపచేయడానికి నిశ్చయించి, విధివిధానాల రూపకల్పన జరుగుతుందని మంత్రి వివరించారు.

## కాలేజ్ ముంచిన వరద ?

కాలేజి నిర్మించడంతోపాటు ఏళ్లతరబడి ప్రభుత్వ స్థలంలో కాలేజి నిర్వహించడంతోపాటు ఇప్పుడు వారి ప్రాణాలనే ప్రమాదంలో నెట్టింది. పత్తికుంట చెరువు పది ఎకరాల విస్తీర్ణంలో సర్వే నెంబర్ 127లో పరిధిలో కొన్ని దశాబ్దాలుగా విస్తరించి ఉంది. అయితే ఆ తరువాత కాలంలో కబ్జాదారులకు వంతపాడుతున్న కొందరు అధికారలు చెరువుకు సంబంధించి ప్రైమరీ నోటిఫికేషన్ లో ఐదు ఎకరాలు మాత్రమే చూపించారు. దీనిపై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తే మరోసారి పూర్తి విస్తీర్ణం పదిఎకరాల లెక్కలు బయటకు తీసారు. ఇప్పుడు పది ఎకరాలు చెరువు కాస్త కేవలం ఐదు ఎకరాలు మాత్రమే ఉంది. మిగతా ప్రాంతంలో ఏకంగా ఎప్ టిఎల్ పరిధిలో అడ్డగోలుగా నిర్మాణాలు చేపట్టారు. ఈ చెరువు ఎఫ్ టిఎల్ పరిధిలో నిర్మించిన ఎస్ ఆర్ జూనియర్ కాలేజి వివాదంగా మారింది. తాజాగా భారీ వర్షాల నేపథ్యంలో ఏకంగా కాలేజి సెల్లార్ లో ఒక్కసారిగా నీరు ఉబికి పైకి రావడంతో విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది. చెరువును ఆక్రమించి నిర్మించిన కట్టడం కావడంతో ఎగువ నుండి వస్తున్న వరదనీరు, భూమిలో పైకి ఉబికి వస్తున్న వరద నీటితో సెల్లార్ నీటితో నిండిపోవడంతోపాట కాలేజి భవనం కూలే ప్రమాదం ఉండటంతో అధికారుల రంగంలోకి దిగారు. విద్యార్థులను కాళీచేయించి కాలేజి సెల్లార్ ప్రాంగణాన్ని తాత్కాలికంగా సీజ్ చేసారు. ఆక్రమించి కట్టిన భవనం అంటే పరువుపోతుందని భావించిన కాలేజి యాజమాన్యం అతి తెలివి ప్రదర్శించి విద్యార్థులకు భారీ వర్షాల నేపథ్యంలో సెలవులు ఇస్తున్నామని చెప్పి వారి ఇళ్లకు పంపివేశారు. ఇప్పుడు ఏ క్షణం కూలుతుందో తెలియని కాలేజి భవనం. తరగతులు ఎప్పుడు తిరిగి ప్రారంభిస్తారో తెలియని అయోమయంలో ఇంటర్ మొదటి ,రెండవ సంవత్సరాకు చెందిన 500మందికి పైగా విద్యార్థుల జీవితాలు ప్రమాదంలో పడ్డాయి. దీనికి ప్రధాన కారణం నిబంధనలు పాటించకుండా చెరువును ఆక్రమించి భవనం కడుతుంటే కళ్లు మూసుకుని అనుమతులు మంజూరు చేసిన అధికారులు. ఇప్పటికే అడ్డగోలు అనుమతులపై, అప్పటి అధికారులపై ద్రుష్టిపెట్టిన హైడ్రా ఎస్ ఆర్ జూనియర్ కాలేజికి అనుమతులు ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మాణం, ఇప్పుడు చెరువు నీరుచేరి కూలేదశలో భవనం ఉంటంతో గుట్టుచప్పుడు కాకుండా సెల్లార్ లో నిటీని పైప్ లైన్ ద్వారా చెరువులోకి తరలిస్తున్నారు. చెరువులో కాలేజి నిర్మాణంపై నిర్వాహకులు ఏమంటున్నారంటే.. అన్ని అనుమతులూ తీసుకునే కాలేజి భవనం నిర్మాణం చేపట్టాము. గ్రామపంచాయితి పదేళ్ల క్రితమే మాకు అనుమతులు ఇచ్చింది. సెల్లార్ లో నీరు వస్తున్నమాట వాస్తవం ,కానీ అవి చెరువునీరు కాదు. ఎఫ్ టిఎల్ పరిధి ఐదు ఎకరాలు మాత్రమే ఉందని మావద్ద ఆధారాలున్నాయి. చట్టపరంగా ముందుకు వెళ్తాం అంటున్నారు ఎస్ ఆర్ జూనియర్ కాలేజి భవన నిర్వాహకులు. అయితే వాస్తవాలకు విరుద్ధంగా నిర్వాకులు వివరణ ఉందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అప్పట్లో అధికారులను తప్పుదోవపట్టించి చెరువును ఆక్రమించారని విమర్శిసున్నారు. గ్రామ పంచాయితీ అనుమతులు ఉంటే జి ప్లెస్ టూ నిర్మాణం మాత్రమే చేపట్టాలి. ఇంతలా భారీ కాలేజి నిర్మాణం ఎలా చేపట్టారని ప్రశ్నిస్తున్నారు.

## 'ఖాకీ'ల్లో కలవరం !

బ్రాంచ్ సీఐ జములప్ప, ఎస్సైలు విక్రం, శ్రీనివాసులు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారని పేర్కొన్నారు. దీంతో సీఐ జములప్ప మల్టీజోన్ 2 కు, ఎస్సై విక్రంను మహబూబ్ నగర్ ఎస్పీకి, శ్రీనివాసులను జోగుళాంబగద్వాల్ జిల్లా ఎస్పీకి రిపోర్ట్ చేయాలని అదేశాలు జారీ చేశారు. ఇక గద్వాల్ సీఐ భీమ్ కుమార్ రాజకీయ రచ్చకు బలయ్యాడు. గత నెల 18వ తేదిన మంత్రి జూపల్లి కృష్ణారావును అడ్డుకున్న ఘటనలో నిర్లక్ష్యంగా వ్యహరించారని సీఐ భీం కుమార్ ను మల్టీజోన్ 2 వీఆర్ కు అటాచ్ చేశారు ఐజీ సత్యనారాయణ. అయితే వాస్తవానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, నియోజకవర్గ ఇంఛార్జ్ సరితా తిరుపతయ్య వర్గ పోరుకు సీఐ బలయ్యాడని టాక్ నడుస్తోంది. జూపల్లి పర్యటనలో భాగంగా జరిగిన ఓ ఘటనలో ఎమ్మెల్యే బండ్ల బావమరిది మోహన్ రెడ్డిపై సీఐ భీమ్ కుమార్ కేసు నమోదు చేశాడని ప్రచారం సాగింది. దీంతో ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకే సీఐపై చర్యలు తీసుకున్నారని పొలిటికల్ గా హాట్ టాపిక్ గా మారింది. ఇక మరో ఎస్సై నాగరాజుపై ఇల్లీగల్ ఎఫైర్ ఆరోపణలు ఇటివలే జిల్లాలో సంచలనం రేపాయి. అలంపూర్ పీఎస్ లో ఎస్సై నాగరాజు స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా పనిచేస్తున్నారు. తన భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని కర్నూల్ లో పనిచేసే ఓ కానిస్టేబుల్ జోగుళాంబ గద్వాల్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్సై నాగరాజు వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. ఈ యవ్వారంపై స్పందించిన ఉన్నతాధికారులు ఆయనను మహబూబ్ నగర్ వీఆర్ కు బదిలీ చేశారు. జోగుళాంబ గద్వాల్ జిల్లాలో పోలీసుల వరుస వ్యవహారాలు ఉమ్మడి జిల్లాలోనే సంచలనంగా మారాయి. కొద్దిరోజుల్లోనే ఐదుగురు ఖాకీలపై చర్యలు మొత్తం డిపార్ట్‌మెంట్ నే షేక్ చేస్తున్నాయి.

## ఇప్పటికే నివాసం ఉంటే ఆ ఇళ్లను కూల్చం

హైదరాబాద్: రాష్ట్రంలో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకుంది. చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలో కొత్తగా నిర్మాణ దశలో ఉన్న నివాసాలు, నిర్మాణాలను మాత్రమే కూల్చివేస్తున్నాయని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. ఇప్పటికే నిర్మాణాలు పూర్తైన ఇళ్ల జోలికి హైడ్రా వెళ్లదని ప్రకటించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో ప్రజలెవరూ ఇళ్లు, ప్లాట్లు, భూములు కొనుగోలు చేయవద్దని రంగనాథ్ సూచించారు. రాష్ట్ర రాజధానిలో అక్రమ నిర్మాణాల కూల్చివేతపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో ఇప్పటికే నిర్మించి ఉన్న నివాసాలను కూల్చబోమని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా కొత్త నిర్మాణాలు చేపడితే కచ్చితంగా కూల్చివేస్తామని వెల్లడించారు. మాదాపూర్ సున్నంచెరువు, దుండిగల్ మల్లంపేట చెరువుల పరిధిలోని నివాసాల కూల్చివేతపై నిరసనలు వ్యక్తమవడంతో స్పందించిన రంగనాథ్, ఆ నిర్మాణాలన్నీ అక్రమమని నిర్ధారించడం వల్లే హైడ్రా చర్యలు తీసుకుందన్నారు. మల్లంపేట కత్వా చెరువులో ఎలాంటి అనుమతి లేకుండా విల్లాలు నిర్మించారని, పంచాయతీ నుంచి నకిలీ అనుమతులు పొందారని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ తనకు నివేదిక సమర్పించినట్లు రంగనాథ్ పేర్కొన్నారు. ప్రస్తుతం కూల్చివేసిన విల్లాలన్నీ రెండేళ్ల కిందట సీజ్ చేశారని, అందులోకి ఎవరూ రాలేదని తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా తప్పుడు ఆధారాలు సమర్పించి నిర్మాణాలు చేపట్టారని, ఇందుకు కారణమైన బిల్డర్ లేడీ డాన్ విజయలక్ష్మిపైనా క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

స్థానిక రాజకీయ నాయకుల పలుకుబడి ఉపయోగించుకొని విజయలక్ష్మి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, ఆమెపై గతంలో కూడా క్రిమినల్ కేసులు ఉన్నట్లు రంగనాథ్ వివరించారు. అలాగే అమీన్?పూర్ పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలోని 51 ఎకరాల్లో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా, అలాగే రోడ్లను సైతం ఆక్రమిస్తూ పద్మావతి నగర్‌లో ఏర్పాటు చేసిన అక్రమ లే అవుట్‌కు సంబంధించిన ప్రహరీ గోడతో పాటు రెండు సెక్యూరిటీ గదులను తొలగించామని రంగనాథ్ తెలిపారు. ఈ నిర్మాణాలు కర్నూలు జిల్లా పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డికి చెందినవిగా తేలిందని, ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు రంగనాథ్ వివరించారు. మాదాపూర్‌లోని సున్నం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోని అక్రమ నిర్మాణాలను కూల్చివేసి పదెకరాల చెరువు భూమిని అధికారులు తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చెరువులను ఆక్రమించడంలో ఆక్రమణదారులు వ్యూహంతో ముందుకు వెళ్తున్నట్లు హైడ్రా గుర్తించిందన్నారు. మొదట భవన నిర్మాణ వ్యర్థాలతో చెరువులను పూడుస్తున్నారని, వాటిని చదును చేసి చిన్న చిన్నషెడ్లను నిర్మించి పార్కింగ్ కోసం వినియోగిస్తున్నట్లు రంగనాథ్ తెలిపారు. ఇందుకు స్థానిక రాజకీయ నాయకుల అండదండలు సైతం ఉంటున్నాయని పేర్కొన్నారు. మాదాపూర్ సున్నం చెరువులో గోపాల్ అనే వ్యక్తి చెరువు భూమిని ఆక్రమించి షెడ్లు వేసి అద్దెకు ఇచ్చాడని, అతనిపై మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## మళ్లీ భారీ వర్షాలు..

హైదరాబాద్: అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకూ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఆదిలాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతో మున్సిపల్ అధికారులు సిద్ధం అయ్యారు. ఏవైనా వరద సమస్యలు తలెత్తితే వెంటనే సహాయం చేయడానికి తగిన చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు సూచించారు. రాష్ట్రాన్ని వర్షాలు వదలటంలేదు. ఆదివారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఒక మోస్తరునుంచి భారీ వర్షాలు కురిశాయి. గ్రేటర్ హైదరాబాద్‌ను మళ్లీ తడిపేశాయి. ఉదయం నుంచి మేఘావృతంగా ఉన్న ఆకాశాం ఒక్కసారిగా కుండపోత వర్షం కుమ్మరించింది. నగరంలోని పలు ప్రాంతాల్లో రొడ్లు జలమయంగా మారాయి. బంజారాహిల్స్, అమీర్‌పేట్, సనత్‌నగర్, మియాపూర్, చందానగర్, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం జగద్గిరిగుట్ట ,జీడిమెట్ల, ముషీరాబాద్, దిల్‌సుఖ్ నగర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రాష్ట్రంలో అత్యధికంగా ఖమ్మం జిల్లాలోని కొల్లూరులో 115.2మి.మి వర్షం కురిసింది. మహబూబాదాద్‌లో 114.7, బయ్యారంలో 105జ7, అల్లూడ్‌లో 103, వైరాలో 90.9, గార్లలో 87, నేలకొండూరులో 87, డోర్నకల్‌లో 76 మిల్లీమీటర్ల చొప్పున వర్షం కురిసింది. మిగిలిన ప్రాంతాల్లో కూడా ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కుసిరింది. తరువాత ఇది పశ్చిమ, వాయువ్య దిశగా కదులుతూ వచ్చే 3 రోజుల్లో గంగేటిక్ పశ్చిమ బెంగాల్, ఉత్తర ఒడిశా, ఝూర?ండ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్ మీదుగా కొనసాగే అవకాశం ఉన్నట్లు ప్రకటించింది.

అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# గోకారం చెరువు నీరు వృధాగా గంగపాలు

**రిజర్వాయర్ కొరకు ఉన్న చెరువు ను తీసేసిన గత ప్రభుత్వం**

**ఏటా రెండు పంటలు పండే చెరువు**

**మత్స్యకారులు చాపల వేటకు పర రాష్ట్రాలు**

**అక్షరవిజేత,సారకొండ:**డిండి లిఫ్ట్ ఇరిగేషన్-82 ద్వారా నల్లగొండ జిల్లా కు నీరు అందించే భాగంగా చారకొండ మండలం గోకారం,చంద్రాయన్ పల్లి ఎర్రవల్లి గ్రామపంచాయతీ లను కలుపుకొన గోకారం రిజర్వాయర్ పేరుతో,సంబంధిత గ్రామాలలో గత ప్రభుత్వం రైతుల వద్ద భూములను తీసుకోవడం జరిగింది.అదేవిధంగా గోకారం పెద్ద చెరువు దాదాపు 12 వందల ఎకరాకు సాగునీరు అందించే చెరువు,రిజర్వాయర్ కొరకు చెరువును కాంట్రాక్టర్లు తీసివేయడం జరిగింది. దాదాపు 400 మత్స్యకారుల కుటుంబాలు రోడ్డుపాలన పడ్డారు.

వృధాగా నీరు

గోకారం రిజర్వాయర్ కొరకు చెరువును తీసివేయడంతో గత 6 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం రెండు పంటలు పండే చెరువు, ఎగువన పడ్డ వర్షాలకు నీరు వాగుల ద్వారా వృధాగా





పోతుంటే రైతుల కళ్ళల్లో నీరు,ప్రాజెక్టు పనులు కాంట్రాక్టర్లు ఆపివేయడంతో, అయోమయంగా ప్రజలు,రైతులు గోకారం చెరువు ఉంటే పంటలుపండేది,మత్స్యకారులకు జీవనం సాగేది,కనుక అధికారులు కాంట్రాక్టర్లు ప్రజాప్రతినిధులు ఆలోచించి ఉన్న చెరువు నిర్మిస్తారా,ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపడతారా రైతుల గోస, మత్స్యకారుల ఆవేదన.

రైతులకు పరిహారం అంతంత మాత్రమే

రిజర్వాయర్ కొరకు భూములు ఇచ్చిన రైతులకు పరిహారం పూర్తిగా అందలేదని, ఆరకొరక అంతంత మాత్రమే అందిందని ప్రభుత్వం ఇచ్చిన పరిహారం కన్నా భూముల రేట్లు ఎక్కువ కావడంతో భూమి కొందామంటే ప్రభుత్వ పరిహారం 5.50 లక్షలు ఎకరాకు. రైతులు బయట భూమి కొందామంటే 25-40 లక్షల దాకా విలువ ఉందని,రైతులకు ప్రభుత్వ ఇచ్చిన పరిహారం అంతంత మాత్రమే అని భూములు కోల్పోయిన రైతులు అంటున్నారు. మత్స్యకారు లు చెరువును కోల్పోవడంతో మత్స్యకారులు వేటకు పర రాష్ట్రాలకు పోయి ప్రాణం నిధికి తెచ్చుకుంటున్నారు.ప్రభుత్వం ఆలోచించి త్వరగా ప్రాజెక్టు పనులు చేపడతారా, ఉన్న చెరువు ను నిర్మిస్తారా మత్స్యకారులు రైతుల గోస.

# జలపల్లి అర్బన్ ఫారెస్ట్ పార్క్ ను సందర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**అక్షర విజేత మహేశ్వరం**మహేశ్వరం నియోజకవర్గం,. జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలో గతంలో 59 లక్షల రూపాయలు తో అర్బన్ ఫారెస్ట్ పార్క్ ను అభివృద్ధి పరచడం జరిగిందని, పార్కును సందర్శించి చిల్డ్రన్స్ పార్క్, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ను పరిశీలించిన మాజీ మంత్రివ మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి, మాట్లాడుతూ గత ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి,కేసీఆర్, హయాంలో జల్ పల్లి అర్బన్ ఫారెస్ట్ పార్క్ ఏర్పాటు కు 59 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి చేయడం జరిగిందని కానీ సరైన మెయింటెనెన్స్ లేక అవి శిథిల అవస్థకు చేరుతున్నాయని అధికారులు తప్పకుండా ఎప్పటికప్పుడు దీన్ని మరమ్మత్తులు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అంతేకాకుండా చిల్డ్రన్స్ పార్క్ మరియు ఓపెన్ గేమ్ పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్యం చేయాలని అధికారులకు ఆదేశించారు. పార్కు విచ్చేయుచున్న సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా అన్ని సదుపాయాలు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అక్కడున్న వాకింగ్ ట్రాక్ ఒక



కిలోమీటర్ పొడువున కాలినడకన నడుస్తూ వాకింగ్ ట్రాక్ పై నడిచే వాళ్లని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా ఈ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జల్పల్లి మున్సిపాలిటీ, ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ముంపు ప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**అక్షర విజేత మహేశ్వరం**మహేశ్వరం నియోజకవర్గం పరిధి,..బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, అల్మాస్గూడ గ్రామం లో పలు కాలనీలు గతంలో తేలికపాటి వర్షం వచ్చినా ముంపుకు గురయ్యేవి ఆ యొక్క ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం కోసం గత ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి. కేసీఆర్,చలవతో 14 కోట్ల రూపాయల నిధులతో బాలాజీ, ఎస్ జె ఆర్ కాలనీ, రామిడి మల్లారెడ్డి నగర్, బోయపల్లి ఎంక్లేవ్, మధురపురి ఫేస్ 1, ఫేస్ 2, సిఎంఆర్ కాలనీ ఫేస్ 1, ఫేస్ 2, సి వై ఆర్ కాలనీ, షిరిడి నగర్, రామిడి హిల్స్, సౌభాగ్య నగర్. వంటి కాలనీలలో శాశ్వత పరిష్కారం కోసం ఎస్ ఎన్ డి పి నాలా నిర్మాణం పనులు పూర్తి చేయడం జరిగిందని, తెలియజేస్తూ పనులు పూర్తయిన తర్వాత ఈరోజు ఆ ప్రాంతంలో ఎంత భారీ వర్షాలు వచ్చినా ఇక ముంపుకు గురికి కాకుండా శాశ్వత ప్రణాళిక ద్వారా ఈ యొక్క



ఎస్ ఎన్ డి పి నాలా పనులు చేపట్టడం జరిగిందని ఆ కాలనీ వాసుల సంతోషానికి అవధులు లేకుండా కాలనీ వాసులు అందరూ సబితా ఇంద్రారెడ్డి,కి ధన్యవాదాలు తెలిపారు .

అంతేకాకుండా కోమటికుంట నుండి పెద్ద చెరువు వరకు 9 కోట్ల రూపాయల నిధులతో ఎస్ఎన్ డిపి నాలా పనులు అతి తొందరలోనే ప్రారంభమవుతాయని సబితా ఇంద్రారెడ్డి, తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీగా హాజరైన కాలనీవాసులు మరియు నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ చెక్కులు పంపిణీ

**అక్షర విజేత మహేశ్వరం**మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన సి ఎం ఆర్



ఎఫ్ చెక్కులును లబ్ధిదారులకు అందజేసిన మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి . ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి, మాట్లాడుతూ ఏ ప్రభుత్వము వచ్చిన ప్రజలకు నమ్మకంగా ఉండాలని ఒక భరోసా కల్పించాలని నిరుపేదల కళ్ళల్లో సంతోషం చూసినప్పుడే ఆ ప్రభుత్వానికి విలువ ఉంటుందని తెలిపారు ఇచ్చిన హామీలు,కి వదిలేసారని రాష్ట్రంలో ప్రజలు అన్ని రంగాల్లో ఎన్నో అవస్థలు పడుతున్నారని తెలిపారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు కింది స్థాయి వరకు వెళ్ళినప్పుడు పేదోడు అత్యవసర పరిస్థితులలో ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ పెట్టుకోగా అది కూడా సమయానికి రాక ఎన్నో అవస్థలు పడుతున్నారని ఒక పేదవాడు పట్టేడు అన్నం కడుపునిండా తిన్నప్పుడు ఆ ప్రభుత్వాన్ని,విస్తారని ముందుగా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చాలని సబితా ఇంద్రారెడ్డి,డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళ నాయకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

# టీపిసిసి అధ్యక్షున్ని కలిసిన మాజీ జెడ్పీటిసి బొక్క జంగారెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం**తెలంగాణ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్ష్యుడిగా మహేష్ కుమార్ గౌడ్, ఎన్నికైన శుభ సందర్భంగా కందుకూరు మండల్ మాజీ జడ్పిటిసి బొక్క జంగారెడ్డి, ఆధ్వర్యంలో కందుకూరు మండల్ నాయకులు మర్యాద పూర్వకంగా కల్వవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీ బిడ్డకు పట్టం కట్టినందుకు కాంగ్రెస్ అగ్ర నాయకత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సహా ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు, ఎన్ ఎస్ యు ఐ నుంచి పీసీసీ అధ్యక్షుడి ఎదిగిన మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.సామాన్యులకు పట్టం, అన్ని వర్గాలకు సమ న్యాయం చేసేది... జరిగేది ఒక్క కాంగ్రెస్ పార్టీలోనే అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణా ప్రతాప్ రెడ్డి సీనియర్ నాయకులు ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్,సభవత్ లచ్య నాయక్, మునవత్ పాండు నాయక్, కంబాల పల్లి విష్ణువర్ధన్ రెడ్డి, అనేగోని పాండు గౌడ్,మంద సాయిలు,సూరసాని రాంరెడ్డి,గొరిగే రాజు, అండెకర్ సురేందర్, డిల్లి కృష్ణ, రావుల జంగయ్య,రాంరెడ్డి,మహేందర్ రజినీకాంత్ తదితరులు పాల్గొనడం జరిగింది

అక్షర విజేత

# గజ్వేల్‌కు రాష్ట్రంలోనే ప్రత్యేక స్థానం

**కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలి**
**సీఎం రేవంత్ సారథ్యంలో పార్టీ పటిష్టతకు కృషి**
**కాంగ్రెస్ నేతృత్వంలో ప్రతిష్టాత్మక పథకాలు**
**పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం**
**ప్రతిక్షణం కార్యకర్తలకు అందుబాటులో ఉంటా**
**పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**



**అక్షర విజేత గజ్వేల్ :**రాష్ట్రంలో గజ్వేల్ నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం ఉండగా కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తేవాలని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనను గాంధీభవన్ లో కలసి సన్మానించిన సందర్భంగా మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడం లక్ష్యంగా తనతోపాటు ప్రతి ఒక్కరు శ్రమించాల్సిందేనని స్పష్టం చేశారు. ఇందుకోసం తాను ప్రతిక్షణం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని, అలాగే పార్టీ నిబంధనలకు విధేయుడై కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, గుర్తింపు దక్కుతుందని తెలిపారు. ఇందుకు క్రింది స్థాయి నుండి వచ్చిన తనను ఉదాహరణగా భావించాలని కోరారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, పార్టీ అధ్యక్షులు ఖర్గే, యువనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం లక్ష్యంగా, అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి, అంకితభావంతో సీఎం రేవంత్ రెడ్డి శ్రమిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు లక్ష్యంగా ఇప్పటినుండే ప్రణాళికా బద్ధంగా ముందుకెళ్లాలని, పార్టీని నమ్ముకొని కష్టపడుతున్న నేతలకు తప్పకుండా ప్రాధాన్యత ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, ఆయా మండలాల బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, మోహన్, రవీందర్ రెడ్డి, తమ్మలి శ్రీనివాస్, సందీప్ రెడ్డి, నేతలు లక్ష్మారెడ్డి, వేలూరు భాస్కర్ రెడ్డి, మోహన్, సుభాష్ చంద్రబోస్, రాములు గౌడ్, జహీర్, హరినాథ్ గుప్త, కరుణాకర్ రెడ్డి, సుఖేందర్ రెడ్డి,సమీర్, అమరేందర్, రామచంద్రా చారి, ప్రభాకర్ గుప్త, డప్పు గణేష్, కొడకండ్ల బాలు ఎక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు ఎప్పుడు అండగా ఉంటా అందెల శ్రీరాములు



**అక్షర విజేత మహేశ్వరం**మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామం 27వ డివిజన్లోని నూతనంగా నిర్మించిన మన తెలుగు ఫౌండేషన్ వారి భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, పాల్గొని ఈ యొక్క సంస్థను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం శ్రీరాములు, మాట్లాడుతూ ముందుగా మన తెలుగు ఫౌండేషన్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు, భవిష్యత్తులో పేద విద్యార్థులకు సహాయం చేసి వారికి ఒక బంగారు భవిష్యత్తు చూపాలని ఇలాంటి సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరారు, భవిష్యత్తులో మీ అందరికీ ఎల్లప్పుడూ తాను అందుబాటులో ఉంటానని, తాను కూడా అయినంతవరకు సహాయం అందజేస్తానని తెలియజేశారు. యువత కూడా మంచి మార్గంలో నడిచి సమాజానికి, ఉపయోగపడేలా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి, బడంగ్పేట్ బిజెపి మాజీ అధ్యక్షులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్, యువ మోర్చా కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేటర్ శ్రవణ్ కుమార్, గాజుల మధు, సహకార బ్యాంక్ డైరెక్టర్ తోట ప్రతాప్ రెడ్డి, మరియు సమస్త సభ్యులు సాయికుమార్, గణేష్ సాగర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# కళారత్న అవార్డు గ్రహీత నాట్యాచార్య బ్రాహ్మాజీని సత్కరించిన కలయిక వాకర్స్ క్లబ్





**అక్షర విజేత, మధిర** కలయిక వాకర్స్ క్లబ్ డాన్సింగ్ కంపిటేటివ్ హెడ్ అట్యాచార్య కలవారి బ్రహ్మాజీ మధిర ప్రాంతం నుండి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎందరినో కళాకారులను తీర్చిదిద్ది అనేక ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించి, ఢీ షో వాటి ప్రతిష్టాత్మకమైన టీవీ షోలలో సైతం తమ యొక్క శిష్యుల ద్వారా ప్రతిభను కనబరిచి, యువత సినీ టీవీ షోలో అవకాశాలు పొంది మధిర ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చే విధంగా కృషి చేసిన బ్రహ్మాజీకి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 11వ వార్షికోత్సవం సందర్భంగా కళా రత్న అవార్డు ఇచ్చి బ్రహ్మాజీని సత్కరించారు, కళారత్న అవార్డు పొంది మధిర కు మంచి పేరు తీసుకొచ్చిన బ్రహ్మాజీని కలయిక వాకర్స్ అధ్యక్షులు బాలకోటేశ్వరావు మరియు క్లబ్ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో వేమూరి సునీల్ కుమార్, కటికల సీతారామరెడ్డి, కాజా శ్రీనివాసరావు, టీవీ రెడ్డి, దిరిశాల జగన్మోహన్రావు, చావలి రామరాజు, వనమా పూర్ణచంద్రరావు, రంగా శ్రీను, అమరా నాగేశ్వరరావు, కేతేపల్లి శ్రీనివాసరావు, ఇరుకుల సురేష్, ఇరుకుల నాగేశ్వరరావు, యార్లగడ్డ నరసింహారావు, నాగు బండి వంశీ, కలవారి బ్రహ్మం, కన్య ధార చంద్రశేఖర్, మైలవరపు వీరభద్రరావు, చెరుకూరి కృష్ణారావు, నేరెళ్ల శ్రీనివాసరావు, వంగూరి గోపి, తమ్మారపు శ్రీనివాసరావు, చిట్యాల శేషు, వేములపల్లి శ్రీనివాసరావు, మహంకాళి శ్రీనివాసరావు, మిరియాల వెంకటరమణ గుప్తా, బోనాల నాగేశ్వరరావు, చిన్నం శ్రీనివాసరావు, మహంకాళి వెంకట శ్రీనివాసరావు, మేడిశెట్టి రమేష్, షేక్ నాగుల్ మీరా, పబ్బతి జగదీష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# టీపీసీసీను మర్యాదపురం కలిసిన దేప భాస్కర్ రెడ్డి

## అక్షర విజేత మహేశ్వరం



నూతనంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా (టీపీసీసీ) నియమితులైన ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,ని కలిసి వారికి పుష్ప గుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించి హార్థిక శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ సభ్యులు%ఠ% మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, పున్న గణేష్ నేత,బండి మధుసూదన్ రావు,నల్లెంకి ధనరాజ్ గౌడ్, తలాటీ రమేష్ నేత,పుట్టగల్ల జగన్,పందుల వెంకటేష్ గౌడ్,జ్ఞానేశ్వర్ యాదవ్,శేఖర్ ముదిరాజ్,కళ్యాణ్ యాదవ్,భూపాల్ రెడ్డి,యాదవ్ రెడ్డి,సురేందర్, మహమ్మద్, గోవర్ధన్ రెడ్డి,హైమద్,సంతోష్,విజ్ఞాన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంకం.చంద్రమౌళి జన్మదిన వేడుకలు...



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**దేవరకొండ పట్టణంలోని ఓల్డ్ ఏజ్ హోమ్ ఏర్పాటు చేసినటువంటి అంకం చంద్రమౌళి 70వ జన్మదిన వేడుకలు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగినాయి. బీసీ సంక్షేమ సంఘం నాయకులు జన్మదినాన్ని పురస్కరించుకొని శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో నిండు నూరేళ్లు ఆయు ఆరోగ్యాలు అష్ట ఐశ్వర్యలతో విరజిల్లుతూ పదిమందికి సేవలందిస్తూ మీ అనుభవాలు ఆలోచనలు పదిమందికి తెలియపరుచుతూ సమాజానికి,సంఘానికి, సంఘ శ్రేయస్సు కు సహకరించాలని కోరారు. మహాలక్ష్మి మహిళ మండలి అధ్యక్షురాలు సంధ్యారెడ్డి,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజిక కవిత డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, కూరెల్ల కృష్ణ చారి, గౌరోజు బ్రహ్మాచారి,వనం బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# గణపతి సన్నిధిలో డిసిసి వైస్ చైర్మన్

అక్షరవిజేత,చారకొండ:
జూపల్లి గ్రామంలో భగత్ సింగ్ యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీ వినాయక భక్తబృందం నవరాత్రి ఉత్సవాలు రెండవ రోజుకు చేరుకున్నాయి.ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్ భగత్ సింగ్ యువజన సంఘం ఏర్పాటు చేసిన వినాయక భక్త బృందం ఉత్సవాలలో పాల్గొని గణనాధునికి మొక్కులు తీర్చుకున్నారు.వారి వెంట రామచంద్రి,అక్కి శ్రీనివాస్ గౌడ్,భగత్ సింగ్ యువజన సంఘం నాయకులు,గ్రామ పెద్దలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



అక్షర విజేత

# మధిర కలయిక వాకర్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో వరద బాధితులకు సహాయం

**అక్షర విజేత, మధిర** మధిర పట్టణంలో హస్నా తుఫాన్ కారణంగా హనుమాన్ కాలనీ మరియు ముస్లిం కాలనీ వరద ముంపునకు గురైనాయి, వరద కారణంగా చాలా కుటుంబాలు రోడ్డున పడ్డాయి వారికి సహాయం అందిద్దామని మంచి ఆలోచనతో కలయిక వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఇరుకుల్ల బాల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో క్లబ్ సభ్యుల ఆర్థిక సహాయంతో ఆత్కూరు గ్రామంలోని తునికిపాడు రోడ్ లో ఉన్న ఇలాన్ ఆగ్రో కెమ్ ప్రైవేట్ లిమిటెడ్ ఆఫీస్ లో వరద బాధితులకు వంట సామాన్లు మరియు దుప్పట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా బాల కోటేశ్వరావు మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమానికి ఆర్థికంగా చేయూతనిచ్చిన క్లబ్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపి, ఇలాంటి సేవా కార్యక్రమాలకు కలయిక వాకర్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వేమూరి సునీల్ కుమార్, కటికల సీతారామరెడ్డి, కాజా శ్రీనివాసరావు, టీవీ రెడ్డి, దిరిశాల జగన్మోహన్రావు, చావలి రామరాజు, వనమా పూర్ణచంద్రరావు, రంగా శ్రీను, అమరా నాగేశ్వరరావు, కేతేపల్లి శ్రీనివాసరావు, ఇరుకుల సురేష్, ఇరుకుల నాగేశ్వరరావు, యార్లగడ్డ నరసింహారావు, నాగు బండి వంశీ, కలవారి బ్రహ్మం, కన్య ధార చంద్రశేఖర్, మైలవరపు వీరభద్రరావు, చెరుకూరి కృష్ణారావు, నేరెళ్ల శ్రీనివాసరావు, వంగూరి గోపి, తమ్మారపు శ్రీనివాసరావు, చిట్యాల శేషు, వేములపల్లి శ్రీనివాసరావు, మహంకాళి శ్రీనివాసరావు, మిరియాల వెంకటరమణ గుప్తా, బోనాల నాగేశ్వరరావు, చిన్నం శ్రీనివాసరావు, మహంకాళి వెంకట శ్రీనివాసరావు, మేడిశెట్టి రమేష్, షేక్ నాగుల్ మీరా, పబ్బతి జగదీష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# టిపిసిసి అధ్యక్షునిగా బలహీన వర్గాలకు ప్రాధాన్యత కల్పించడంపట్ల హర్షం.

గీకురు రవీందర్, మాజీ జెడ్పీటీసీ

**అక్షర విజేత: చిగురుమామిడి:** టిపిసిసి అధ్యక్షునిగా బొమ్మ మహేష్ గౌడ్ నియామకం పట్ల మాజీ జడ్పిటిసి,రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా చిగురుమామిడి మండల కేంద్రములో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశములో గీకురు రవీందర్ మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షుని నియామకం వల్ల కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రాష్ట్రములో బడుగు బలహీన వర్గాలకు తగు ప్రాధాన్యత కల్పించడమే గాక వారి సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం పాటుపడుతుందనే విషయం స్పష్టమవుతుందన్నారు. రాష్ట్ర పార్టీలో ఉన్నతమైన, కీలకమైన పదవి బహుజనులకు కేటాయించి సామాజిక న్యాయం పాటించడం పట్ల బడుగు బలహీన వర్గాల నుండి సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందన్నారు . రాబోయే కాలములో బిసిలు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా అభ్యున్నతికి దోహదపడుతుందన్నారు. కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం నూతన బీసీ కమీషన్ ఏర్పాటు చేయడం, కుల గణన చేసి స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు పెంచుతామని ప్రకటించడం బీసీ సామాజిక, రాజకీయ అభివృద్ధి పట్ల కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. అంకిత భావం, నిబద్ధతతో పనిచేసిన మహేశ్ గౌడ్ నాయకత్వములో రాష్ట్రములో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజాపాలన ప్రజలకు మరింత చేరువవుతాయని ఆశాభావము వ్యక్తం చేశారు. ఈ పత్రికా సమావేశములో డిసిసి ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు వడియాల సుధాకర్ రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు చీకుట్ల సదయ్య తదితరులు పాల్గొన్నారు.



# మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేస్తున్న సమాజ సేవకులు శ్రీమాన్ కొట్టూరు అశోక్

**అక్షర విజేత, ఆర్మూర్ :** ఆర్మూర్ పట్టణానికి చెందిన ప్రముఖ సమాజసేవకులు శ్రీమాన్ కొట్టూర్ అశోక్ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ సంవత్సరం దాదాపు 23 వేల మట్టి గణపతి లను తయారు చేయించి, గత నెల రోజుల నుండి ప్రచారం చేస్తూ,ఉచితంగా పంపిణీ చేస్తున్నానని సమాజ సేవకులు శ్రీమాన్ కొట్టురీరు అశోక్ తెలిపారు.గత సంవత్సరం వినాయక చవితి పండగను పురస్కరించుకుని ఇంటిలో పూజించేందుకు 26,000 మట్టి గణపతులను అందజేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం వినాయక చవితి పండుగను దృష్టిలో పెట్టుకుని 27 వేల గణపతులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే పూజించాలని ఆయన కోరారు. గణపతులను నిమజ్జనం చేసే రోజు మట్టి గణపతిని ఇంటిలో గల తులసి మొక్క పాదలో నిమజ్జనం చేయడం వల్ల, ఒంద్రు మట్టితో పాటు మొక్కకు పోషకాలు అందజేయబడతాయని, గణపతితో పాటు, మనము వేసే పూజా చేసిన వస్తువులను, మొక్కల పాదుల్లో వేయడం వల్ల క్రిమిసంహార మందుగా పనిచేస్తుందని, మొక్కలకు ఎలాంటి వ్యాధులు రావు తెలిపారు.ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ గణపతులను చెరువులలో, కుంటలలో, నిమజ్జనం చేయడం వల్ల నీటిలో కరిగే రంగులు, నీటిలో కరగని రంగులతో నీరు కలుసితమై నీటిలో ఉండే జలచరాలకు,మనం భుజించే చేపలు, వ్యాధులకు గురైతాయని, ప్రతీ ఒక్కరికి మట్టి గణపతులను అందజేయడం జరిగిందన్నారు. మట్టి గణపతులుఉచితంగా అందజేశారు.



# గంగమ్మ తల్లీ మమ్మల్ని మన్నించు!

**అక్షరవిజేత,చారకొండ:** తల్లీ మమ్మల్ని మన్నించు!
మా నిస్సహాయతకు క్షమించు!
వేలమంది రైతు కుటుంబాలను బ్రతికించే మా గోకారం చెఱువు
ఎన్నో ఏళ్లుగా మా ప్రాంతనికి
సేవలందిస్తున్న నిన్ను..
కొందరు అభివృద్ధి పేరుతో,మరికొందరు స్వార్థ బుద్ధితో (నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ ఇచ్చి) కలిసి
అన్యాయంగా అమ్మలాంటి నిన్ను "చెఱువును" చెరిపి చంపేస్తూంటే
చూస్తూ ఊరికే ఉన్నాం..
తల్లీ మమ్మల్ని మన్నించు!
మా చేతకానితనాన్ని క్షమించు!
తర తరాలుగా మా ముత్తాతల కాలం నుంచి 2014 వరకు మూడు గ్రామాల ప్రజాలకు
తిండి గింజలకు లోటు లేకుండా అనాదిగా
కాపాడుతున్న నీ కట్టను,పొట్టను చీల్చుతుంటే
నీటి ప్రవాహపు
ఆర్తనాదాలు వినక నిద్రపోయాం..
తల్లీ మమ్మల్ని మన్నించు!
మా మొద్దునిద్రను నువ్వేవదిలించు!
నెర్రలు విచ్చిన రేగటి పొలాలను చుసినప్పుడు, మా భవిష్యత్తు మమ్మల్ని భయపెడుతోంది..
పటపటమని పడిపోయిన
చెరువు కట్ట శబ్దం మాకు
గుండె పగిలేలా చేస్తోంది..
తల్లీ మమ్మల్ని మన్నించు!
మా పిరికితనాన్ని గమనించు!
చెఱువులో నీరు తగ్గినప్పుడు గజానికొక్కరుగా మా ముదిరజ్ పుత్రులు వలపన్ని నీలో తలదాచుకున్న చేపలను చెరపడుతోంటే కట్టమీద కూర్చున్న మేము ఆనందంతో గెంతులేసేవాళ్ళం.
ఎందుకనో నేడు నిన్ను అందరు వదిలేశారు..
తల్లీ మమల్ని మన్నించు!
నీ రక్షణకు మేము ఐక్యంగా నడుంకట్టలేకపోతున్నం!
నువ్వు మా ఊరి శివార్లలో నిల్చిన మా అందరి అన్నపూర్ణమ్మవ్వు
నిన్ను నిలబెట్టుకోలేక
సిగ్గులేకుండా సంతోషిస్తున్నాం..
తల్లీ మమ్మల్ని మన్నించు!
మా స్వార్థాన్ని దయతో క్షమించు!
నీ అలల సవ్వడి విని ఎన్నాళ్ళు అయ్యిందో అమ్మ. ఒంపు సొంపులతో గల గలా పారె వాగు చేసే నీటి శబ్దంతో ఆదమరిచి నిద్రించే వాళ్ళం.
పచ్చని పంట పొలాల పరిమళాలను
మాకు అందివ్వాలని
ప్రయత్నిస్తుంటే నువ్వు..
నీ గర్భం మధ్యలో ఉన్న పలుగు గుట్టతో సహా, చెఱువును ధ్వంసం చేసిన రాక్షసులను జాగ్రత్తగా మేము కాపాడుతున్నాం..
తల్లీ మమ్మల్ని మన్నించు!



మా నిర్లిప్తతకు మొహంపై ఉంచు!
గోకారం చెఱువు కూల్చివేతతో సాగు నీళ్ళన్ని వృధాగా పొర్లిపోతున్న సందర్భంగా చ%శీ%ద్రాయన్ పల్లి/గోకారం/ఎర్రవల్లి గ్రామా రైతాంగా బాధప్త హృదయంతో.
మీ,గంగిడి తిరుపతి రెడ్డి,జి టి ఎస్ న్యూస్,
చంద్రాయన్ పల్లి.

# ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

**అక్షర విజేత ఏర్గట్ల:** మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక చవితి పూజలు ఘనంగా జరిగాయి.వినాయక మండపాలను అందంగా ముస్తాబు చేసి మహిళలు మంగళ హారతులతో,యువకులు మేళ తాళాలతో, ఆట పాటలతో, డిజె పాటలతోవినాయకులను మండపాలకి ఊరేగింపుగా తీసుకువచ్చి కన్నుల పండుగగా అత్యంత భక్తి శ్రద్ధలతో పూజ కార్యక్రమాలను నిర్వహించారు.వినాయక నవరాత్రులను రోజుకో కార్యక్రమాలతో,అన్న దాన సత్రాలు నిర్వహించడానికి నిత్య పూజ వైభవంగా జరపడానికి వినాయక యూత్ సభ్యులు సర్వంసిద్ధంచేసుకున్నారు.యువజన సంఘాలు ఉత్సాహంగా కార్యక్రమాలను నిర్వహించారు.

## సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలి: సీపీఐ




అక్షరవిజేత, దేవరకొండ టౌన్దేవరకొండ నియోజకవర్గంలో ఈ నెల 11 నుంచి 17 వరకు సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి ఆదివారం జరిగిన సమావేశంలో కోరారు. ఈనెల 13న డిండి మండలం నుండి ప్రారంభం అయ్యి 16న చింతపల్లి మండలంలో ముగుస్తుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సీపీఐ అమరవీరుల స్మారక స్థూపాలకు నివాళులర్పిస్తూ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించనున్నారు.

## పీఎస్ పీఎం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



అక్షర విజేత, నందిపేట్ : పీఎస్ పీఎం నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో బోధన్ డివిజన్ ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో జరిగే అహింసాయుత మహాకరణ శాఖాహార ర్యాలీ , ఆనంద ఆదివారం ధ్యాన, జ్ఞాన కార్యక్రమానికి అభయాంజనేయ పిరమిడ్ ధ్యాన మందిరం నందిపేట్ నుండి పీఎస్ పీఎం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయికృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో ధ్యానులందరూ బస్సులో తరలి వెళ్లారు. మూగజీవాల సంరక్షణ కొరకు ప్రజలందరూ ధ్యానం చేసి ఆయురారోగ్యాలతో ఉండాలని ధ్యాన, శాకాహార, విశిష్టతను సమస్త ప్రజలకు తెలియపరచడం కొరకు ఈ శాఖాహార ర్యాలీలు ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని సాయి కృష్ణా రెడ్డి తెలిపారు. తరలి వెళ్లిన వారిలో మల్కా రెడ్డి, భూమన్న, భోజన్న, ముత్తెన్న గంగాధర్, మురళి, ఎర్రన్న , ముత్యాలు పెద్ద సంఖ్యలో మహిళలు తరలి వెళ్లారు.

## ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

అక్షర విజేత ఏర్గట్ల: మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక చవితి పూజలు ఘనంగా జరిగాయి.వినాయక మండపాలను అందంగా ముస్తాబు చేసి మహిళలు మంగళ హారతులతో,యువకులు మేళ తాళాలతో, ఆట పాటలతో, డిజె పాటలతోవినాయకులను మండపాలకి ఊరేగింపుగా తీసుకువచ్చి కన్నుల పండుగగా అత్యంత భక్తి శ్రద్ధలతో పూజ కార్యక్రమాలను నిర్వహించారు.వినాయక నవరాత్రులను రోజుకో కార్యక్రమాలతో,అన్న దాన సత్రాలు నిర్వహించడానికి నిత్య పూజ వైభవంగా జరపడానికి వినాయక యూత్ సభ్యులు సర్వంసిద్ధంచేసుకున్నారు.యువజన సంఘాలు ఉత్సాహంగా కార్యక్రమాలను నిర్వహించారు.



## మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.

అక్షర విజేత మోర్తాడ్ : రోజురోజుకు కాలుష్యం, వాతావరణం లో మార్పులు పెరిగిపోతున్నాయని, గణేష్ నవరాత్రులఉత్సవాల పండుగ నేపథ్యంలో ప్రతి ఒక్కరు ఇంటింటిలో మట్టి గణపతులను ప్రతిష్టించి, పూజా కార్యక్రమాలు జరుపుకొని కాలుష్యంతో పాటు పర్యావర వారన్నణనాన్ని పరిరక్షించాలని మోర్తాడ్ మండల లయన్స్ క్లబ్ అధ్యక్షులు గోపిడి సత్యనారాయణ, కార్యదర్శి పబ్బ సంజీవ్, కోశాధికారి సామ శ్రీనివాస్ , లైన్స్ క్లబ్ సభ్యులుఏలాల రాజ్ పాల్, భోగ ఆనంద్ , మామిడాల మనోహర్, న్యాయవాది ప్రవీణ్, వంకార్ శ్రీనివాస్, పృథ్వి, శివకుమార్, దడివే మోహన్, ఎల్. నరేందర్, ఏలాల మోహన్, భూమా రెడ్డి లు పిలుపునిచ్చారు. మోర్తాల్లో మోర్తాడ్ గ్రామంలో గల లయన్స్ క్లబ్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు గోపిడి సత్య నారాయణ సమక్షంలో సభ్యులు మట్టి గణపతులను పంపిణీ చేశారు. అనంతరం మోర్తాడ్




లయన్స్ క్లబ్ కార్యాలయంలో వినాయకుని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల మోసానికి బలైన పాలెం రైతు మైలారం ప్రవీణ్

అక్షర విజేత, మోర్తాడ్ : నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామానికి చెందిన మైలారం ప్రవీణ్ కు సంబంధించిన బ్యాంక్ అకౌంట్ లోని డబ్బులు సైబర్ మోసానికి బలై డబ్బులు కోల్పోయారు. దీంతో మైలారం ప్రవీణ్ మోర్తాడ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధిత రైతు మైలారం ప్రవీణ్ కథనం మేరకు వివరాలు ఈ క్రింద విధంగా ఉన్నాయి. మైలారం ప్రవీణ్ బ్యాంక్ అకౌంట్ లోని నగదును మాయం చేసేందుకు, మైలారం ప్రవీణ్ సోదరునికి సైబర్ మోసగాళ్లు ఫోన్ చేసి, మైలారం ప్రవీణ్ సోదరుడు ద్వారా ప్రవీణ్ నెంబర్ను హ్యాక్ చేసి, సైబర్ మోసగాళ్లు ఆ నెంబర్ లోకి ఏదో బ్యాంకు లింకు పంపినట్లుగా పంపి, దీంతో దానిద్వారా వారికి కావలసిన సమాచారం తెలుసుకొని, మైలారం ప్రవీణ్ అనే రైతు అకౌంట్లో ఉన్న 94, వేల160 రూపాయలు నగదుమాయం చేశారు. ఈ నలదు కొద్ది నిమిషాల వ్యవధిలోనే ఆయన అకౌంట్లో



నుంచి పలు దఫాలుగా వెళ్లిపోయినట్లు బాధితులు లబోదిబోమని మొత్తుకున్నారు. మా అన్నయ్య నెంబర్ ను హ్యాక్ చేసి ఆ నంబర్ నుంచి బ్యాంక్ డీటెయిల్స్ కావాలని తెలుసుకుని తనను మోసం చేశారని బాధిత రైతు మైలారం ప్రవీణ్ మోర్తాడ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.

## నూతన పిసిసి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను సన్మానించిన డాక్టర్ షేక్ చాంద్ పాషా

అక్షర విజేత, ఆర్మూర్ : నిజామాబాద్ జిల్లాకు చెందిన మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్ష పదవి కి కాంగ్రెస్ అధిష్టానం నియామకం చేయడం జరిగింది. నూతన పిసిసి అధ్యక్ష పదవి మహేష్ కుమార్ గౌడ్ నియామకం కావడంతో జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన సమాజ సేవకులు, ఎన్నారై సెల్ కన్వీనర్, టి.పి.సి.సి. కార్యవర్గ సభ్యులు డాక్టర్ షేర్ చాంద్ పాషా హైదరాబాద్ తరలివెళ్లి రాష్ట్ర రాజధాని లోని గాంధీభవన్లో నూతన తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి, పూల మాలలు వేసి, శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ షేక్ చాంద్ పాషా మాట్లాడుతూ నూతన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ప్రతి



నిరుపేద లబ్ధిదారులకు అందించేలా కృషి చేస్తూ, మరింత ఉన్నత పదవులు చేపట్టాలని ఆయన కోరారు. అంతేగాకుండా కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మీదకు ఎన్నారై ను ఏర్పాటు చేయాలని నూతన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు విన్న వించి వినాయక చవితి పండగ శుభాకాంక్షలు డాక్టర్ చాంద్ పాషా తెలియజేశారు.

## ముత్యాలసునీల్ కుమార్ చొరవతో సైన్స్ లాబ్ నిర్మాణం పనులకు శంకుస్థాపన

అక్షర విజేత, మోర్తాడ్ : నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని దొనకల్ గ్రామంలో శుక్రవారం రోజున సైన్స్ ల్యాబ్ పనుల ప్రారంభానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, మోర్తాడ్ మండల ఇన్చార్జి నాయకులు వై. శ్రీ, మారోడి సురేష్, నరసన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు అనిల్, సీనియర్ నాయకులు రాజ్ కుమార్, రవి, గ్రామ కార్యదర్శి స్వప్న ప్రత్యేక పూజలు నిర్వహించి సైన్స్ ల్యాబ్ నిర్మాణం పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దొనకల్ గ్రామస్తుల కోరిక మేరకు బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని సైన్స్ ల్యాబ్ నిర్మాణం పనులకు 13 లక్షల, 50వేల రూపాయల నిధులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. సైన్స్ ల్యాబ్ కు నిధులు మంజూరు చేయడం పట్ల దొనకల్ గ్రామస్తుల తరపున ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు గ్రామస్తులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, జి.పి. సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సామూహిక గణపతి పూజలు..

అక్షరవిజేత, దేవరకొండ టౌన్దేవరకొండ పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం సామూహిక గణపతి పూజలు నిర్వహించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే బాల బాలికలకు ఆధ్యాత్మిక సంస్కృతిని తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చిన్నారులకు నోట్ బుక్స్, పెన్నులు అందజేశారు. మల్లయ్య, ప్రభాకర్, సుబ్బారావు, కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.



అక్షర విజేత

# ఆర్మూర్ లోని హనుమాన్ మందిరంలో విగ్రహ ప్రతిష్టాపన ప్రత్యేక పూజలు, హనుమాన్ చాలీసా పటించిన భక్తులు

**అక్షర విజేత, ఆర్మూర్ :** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో గల జర్నలిస్టు కాలనీలో హనుమాన్ మందిరంలో ప్రతి శనివారం ఆలయ కమిటీ అధ్యక్షులు శివరాజ్ కుమార్ ఆధ్వర్యంలో భక్తులు ప్రతి శనివారం హనుమాన్ చాలీసా పటిస్తారు. శ్రీరాములు సీత లక్ష్మణ ఆంజనేయ స్వామివారిలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకుంటారు. వినాయక చవితి నవరాత్రులను పురస్కరించుకొని జర్నలిస్టు కాలనీ లో గల ఆలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవ పండుగలను వినాయక ప్రతిమను ప్రతిష్టించారు. వినాయక ప్రతిమ వద్ద వివిధ రంగురంగులతో విద్యుత్ దీపాలతో అలంకరించారు. మహిళలు ,యువతులు మంగళ హారతులతో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వినాయకుని ఆశీర్వాదం పొందారు. అలాగే హనుమాన్ చాలీసా పండించే భక్తులు సైతం వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, విచ్చేసే భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తున్నారు. ఆలయంలో భక్తులకు



అన్ని సౌకర్యాలు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. ఆయనకి వచ్చే భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించడమే కాకుండ, అర్చన హెూమం, అభిషేకం ప్రతిరోజు జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొని ఆ వినాయకుని ఆశీర్వాదం పొంది శుభాలు పొందాలని ఆలయ కమిటీసభ్యులు కోరారు.

# రెండవసారి మళ్లీ 24, గేట్ల ఎత్తి వేసి దిగువ ప్రాంతంలో కి వరద నీరు వదిలిన ఎస్సార్ ఎస్పీ అధికారులు

**అక్షర విజేత, ఆర్మూర్ :** బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండలంలోని శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ లోకి ఎగువ ప్రాంతం నుండి వరద నీరు వచ్చి చేరుతుండడంతో ముందు జాగ్రత్త చర్యలు భాగంగా శనివారం రోజు రాత్రి ఎస్సారెస్పీ కిప్రాజెక్ట్ చెందిన 42 గేట్లు ఉండగా, అందులో నుండి,24,గేట్లను ఎత్తి వరద నీటిని దిగువ ప్రాంతం పైన గోదావరిలోకి వదిలారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు సామర్థ్యం 1091, అడుగులు కాగ,1090 అడుగుల నీరు ఉందని ఎస్సారెస్పీ డి .ఈ. శ్రీనివాస్ తెలిపారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులో 80.053, టీఎంసీల నీరు ఉండగా, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం నుండి 52,013 వరద నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుందన్నారు.అదే స్థాయిలో నీటి వస్తుండడంతో గోదావరి ప్రాంతంలోకి నీరు వదలడం జరిగిందని, గోదావరి తీర ప్రాంతాల ప్రజలు, గోదావరి నది వైపు వెళ్ళవద్దని డి .ఈ. శ్రీనివాస్ కోరారు.



# బోర్ర హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథుని విగ్రహ ప్రతిష్టాపన..

**అక్షర విజేత, ఆర్మూర్ :** బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మున్సిపాలిటీ పట్టణంలోని బోర్ర హనుమాన్ యూత్ అసోసియేషన్ (బోధిరే గల్లీ) ఆధ్వర్యంలో గణనాథుని విగ్రహ ప్రతిష్టదం జరిగింది. యూత్ సభ్యులు మాట్లాడుతూ: గత సంవత్సరాల నుండి మూడు గైండ్ల సంఘాల ఆధ్వర్యంలో బోర్ర హనుమాన్ మందిరం లో గణనాథుని విగ్రహ ప్రతిష్టాపన చేస్తూ ఆనవాతిగా జరిగింది. తదనంతరం బోర్ర హనుమాన్ యూత్ అసోసియేషన్ (బోదిరిగల్లి) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బోర్ర హనుమాన్ మందిరంలో గణనాథుని విగ్రహాన్ని ప్రతిష్టాపిస్తూ రావడం జరుగుతుందని తెలిపారు. గణనాథుని ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం ప్రకృతి వైపరీత్యాలు కరువు కాటకాలు లేకుండా సుభిక్షంగా ఉండాలని గణనాథుని వేడుకుంటున్నామని యూత్ సభ్యులు తెలిపారు. పురానిపేట్ రోడ్ రైస్ మిల్ నుండి గణనాథుని డప్పు చప్పులతో ,భజనలతో, డీజే పాటలతో, డాన్సులతో ఊరేగింపుగా తీసుకురావడం జరిగిందని ప్రతిరోజు నిత్యాన్నదానం జరుపుతామని తెలిపారు .ఈ కార్యక్రమంలో మూడు గైండ్ల సంఘాలు, యూత్ సభ్యులందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మెట్రోపాలిస్ క్లినిక్ ను ప్రారంభించిన రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్

**అక్షర విజేత మహేశ్వరం**

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని నాదర్గుల్ గ్రామంలో మెట్రోపాలిస్, నూతన క్లినిక్ ను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్, ప్రారంభించారు. అనంతరం మెట్రోపాలిస్ క్లినిక్ వారు నిర్వహించినటువంటి ఉచిత మెడికల్ హెల్త్ క్యాంప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు, మాట్లాడుతూ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు, అలాగే ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన, సహకార బ్యాంకు డైరెక్టర్లు పెత్తుల పుల్లారెడ్డి, తోట ప్రతాపరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు రాంరెడ్డి, మర్రి అంజిరెడ్డి, కార్పొరేషన్ బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, మంత్రి మహేష్ ముదిరాజ్, నిమ్మల రవికాంత్ గౌడ్, నర్సింగ్ యాదవ్, శ్రీశైలం యాదవ్, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



# వినాయక ప్రత్యేక పూజలు నిర్వహించిన పద్మశాలి సంఘ సభ్యులు



**అక్షర విజేత, మోర్తాడ్ :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైనమోర్తాడ్ లోని పద్మశాలి కళ్యాణ మండప భవనంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ విజయ్ కుమార్, పద్మశాలి కార్యవర్గ సభ్యులు, సంఘ సభ్యులు వినాయక చవితి పండుగను పురస్కరించుకుని విగ్రహాన్ని పద్మశాలి కళ్యాణ మండప భవనంలో ప్రతిష్టించారు. పద్మశాలి వేద పండితులు, అధ్యక్షత కార్యవర్గ సభ్యులు, సంఘ సభ్యులు, మహిళలు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పద్మశాలి సంఘ సభ్యులు ప్రతి రోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు భక్తి పాటలతో భజనలు నిర్వహిస్తారు.

# 16 గేట్ల ఎత్తి దిగువకు నీరు విడుదల

**అక్షర విజేత, ఆర్మూర్ :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ



నియోజకవర్గం మెండోరా మండలంలోని శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ లోకి ఎగువ ప్రాంతం నుండి వరద నీరు వచ్చి చేరుతుండడంతో ముందు జాగ్రత్త చర్యలు భాగంగా శనివారం రాత్రి ఎస్సారెస్పీ కిప్రాజెక్ట్ చెందిన 42 గేట్లు ఉండగా, అందులో నుండి,16,గేట్లను ఎత్తి వరద నీటిని దిగువ ప్రాంతం పైన గోదావరిలోకి వదిలారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు సామర్థ్యం 1091, అడుగులు కాగ,1090 అడుగుల నీరు ఉందని ఎస్సారెస్పీ డి .ఈ. శ్రీనివాస్ తెలిపారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులో 80.053, టీఎంసీల నీరు ఉండగా, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం నుండి 52,013 వరద నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుందన్నారు.అదే స్థాయిలో నీటి వస్తుండడంతో గోదావరి ప్రాంతంలోకి నీరు వదలడం జరిగిందని, గోదావరి తీర ప్రాంతాల ప్రజలు, గోదావరి నది వైపు వెళ్ళవద్దని డి .ఈ. శ్రీనివాస్ కోరారు.

# తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీప్ దాస్ మున్షికి సన్మానం

అక్షర విజేత, ఆర్మూర్ : నూతన పిసిసి అధ్యక్షులుగా నిజాంబాద్ జిల్లాకు చెందిన బొమ్మెన మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర నూతన పి.సి.సి. అధ్యక్షులు బొమ్మెన మహేష్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు పొన్నం ప్రభాకర్, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రాజధాని లోని ప్రజా భవన్ లో తెలంగాణ రాష్ట్ర పార్టీ ప్రత్యేకకాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాయకురాలు దీప్ దాస్ మునిసిని స్వయంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి, శాలువలు కప్పి ఘనంగా సన్మానించి సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నాయకురాలు దీప్ దాస్ మునిసితో సమావేశమై కొద్దిసేపు ముచ్చటించి, రాష్ట్ర పరిస్థితులను వివరించి, వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.



## సీ.ఎం, నూతన రాష్ట్ర పిసిసి అధ్యక్షులు, వ్యవసాయ కమిషన్ ఛైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన వినయ్ కుమార్ రెడ్డి, అన్వేష్ రెడ్డి.



**అక్షర విజేత, ఆర్మూర్ :** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు వినయ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ రైతు ఉద్యమ నాయకులు అన్వేష్ రెడ్డి రాష్ట్ర రాజధాని హైదరాబాద్కు తరలి వెళ్లి, ప్రజాభవన్లో సీఎం రేవంత్ రెడ్డి కి, నూతన తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులుగా నియమితులైన బొమ్మన మహేష్ కుమార్ గౌడ్ ను, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ గా నియామకమైన కోదండ రెడ్డిని కలిసి పుష్పగుచ్చాలు అందించి, వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. సీ.ఎం.నూతన పిసిసి అధ్యక్షుల ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, పార్టీ మరింత బలోపేతం అవుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## నూతన పిసిసి అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రిని కలిసిన ఆర్మూర్, బాల్కొండ కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత, మోర్తాడ్ :** రాష్ట్ర తెలంగాణ పిసిసి అధ్యక్ష పదవి చేపట్టిన నేపథ్యంలో ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వినయ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్, గాంధీభవన్లో నూతన పిసిసి నియామకమైన బొమ్మెన మహేష్ కుమార్ గౌడ్ ను, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను, పలువురుకాంగ్రెస్ నాయకులు, నూతల పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం స్వీట్లు తినిపించి, పిసిసి అధ్యక్షులకు, ఉపముఖ్యమంత్రికి వినాయక చవితి శు భాకాంక్షలు తెలియజేశారు

## వృద్ధుడు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించండి

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని దొనకల్ గ్రామానికి చెందిన కాక ఎర్ర



గంగారాం 83, సంవత్సరాలు గల అనే వృద్ధుడు శనివారం ఉదయం ఇంటి నుండి 10 గంటలకు ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లి ఆదివారం రోజు వరకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు మోర్తాడ్ ఎస్సై భూపాల విక్రమ్ తెలిపారు. ఇంటి నుండి వెళ్లిపోయిన వృద్ధుడు ఎవరికైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని మోర్తాడ్ ఎస్.ఐ.భూపల్లి, విక్రమ్ కోరారు.

# తెలంగాణ పోరాట యోధుల, పీడిత ప్రజల హక్కులకై పోరాడిన మాజీ ఎం.పీ. వర్ధంతి వేడుకలు

**అక్షర విజేత, మోర్తాడ్ :** తెలంగాణ పోరాట యోధులు, పీడిత, అణగారిన ప్రజల పక్షాన హక్కులకై పోరాడి, పార్లమెంటులో సైతం అట్టడుగు వర్గాల ప్రజల హక్కుల సాధనకై పోరాడిన ఏకైక పోరాట యోధులు మాజీ ఎంపీ నారాయణరెడ్డి అని మోర్తాడ్ మండల ఉద్యమకారుల సంఘం నాయకులు అన్నారు. ఆదివారం భువనగిరికి చెందిన మాజీ ఎం.పీ. తెలంగాణ పోరాట యోధులు నారాయణ రెడ్డి చిత్రపటానికి జ్యోతిని వెలిగించి, పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలు మరువలేను అని, రసాయనిక వాటర్ ప్లాంట్ లపై సైతం ఉద్యమాలను చేసిన ఏకైక నేత అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు మల్లూరి రాజారాం, బాబురావు, ఎం. గంగాధర్, సదానంద్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.



# బాల్కొండలో కబడ్డీ క్రీడా పోటీలు

**అక్షర విజేత, మోర్తాడ్ :** జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఉమ్మడి బాల్కొండ మండల కబడ్డీ పోటీలను నిర్వహించారు. ముప్కాల్ మండల కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో అండర్-14 బాలికల ఒక్కరోజు కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ కబడ్డీ పోటీల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై, రజినీకాంత్ విచ్చేసి క్రీడ కారులను పరిచయం చేసుకొని, కబడ్డీ క్రీడ పోటీలను ముప్కాల్ మండల ఎస్సై, రజినీకాంత్ ప్రారంభించారు. ముప్కాల్, మెండోరా, బాల్కొండ మండలాల క్రీడాకారులు ఇట్టి పోటీలలో పాల్గొన్నారు. క్రీడలలో విజేతలకు బహుమతులను ప్రదానం గావించారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ పోటీలు



నిర్వహించినట్లు, పి.డి.రాజ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు, ఆయా పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు, కబడ్డీ క్రీడాకారులు, పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకోవాలి

**మానవత్వం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి**

**మెదక్ మాజీ ఎమ్మెల్యే పి శశిధర్ రెడ్డి**

**అక్షరవిజేత, పాపన్నపేట**ఇటీవల కాలంలో రెండు రాష్ట్రాల్లో ఏకధాటిగా కురిసిన వర్షాలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నా యని మానవత్వంతో ప్రతీ ఒక్కరూ ముందుకు వచ్చి ఆదుకోవాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పి శశిధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని సహాయం కొరకు ఎదురుచూ స్తున్నారని, విలయతాండవం చేసిన వరదలతో రోజువారి కూలీలు చిన్నాచితక ఉద్యోగులు,చిన్న వ్యాపారాలతో బ్రతుకు బండిని నెట్టుకొచ్చే మధ్యతరగతి ప్రజలు, చిన్న సన్నకారు రైతులతో పాటు మరెందరో వరదలతో అత్యంత దారుణంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. చెరువులకు గండ్లు పడడంతో ప్రాంతాలు అన్నీ కూడా చెరువులను తలపిస్తున్నాయన్నారు. కొట్టుకుపోయిన రోడ్లు జలవిలయానికి అడ్డం పడుతున్నాయని, రాకపోకలు లేక జనజీవనం పూర్తిగా స్తంభించిపోయిందన్నారు. ఆహారము త్రాగునీరు, నిత్యవసర వస్తువుల కోసం బాధితులు అల్లాడుతున్నారన్నారు. ఎటు చూసినా కట్టుబట్టలతో మిగిలిన ప్రజలు, అదేవిధంగా కూలిపోయిన ఇండ్లు, చెరువులు తలపిస్తున్న పంట పొలాలు, కూలిన విద్యుత్ స్తంభాలు, కొట్టుకపోయిన రహదారులు, వరదల్లో కొట్టుకపోయిన వాహనాలు, ఇవన్నీ కూడా వీరందరికీ ఎటు చూసినా బురదతో నిండిపోయిన ప్రాంతాలు, ముఖ్యంగా విద్యార్థుల ఉద్యోగుల ధ్రువపత్రాలు,పట్టాలు బ్యాంకు దస్త్రాలు, వైద్య రిపోర్ట్ లు అన్నీ కూడా వరదల్లో కొట్టుకపోయాయన్నారు. వాటన్నింటినీ కూడా ప్రభుత్వం వారికి కొత్తగా వచ్చేలా కొత్త గుర్తింపు కార్డులు, కొత్త దస్త్రాలు వచ్చే



విధంగా చర్యలు చేపట్టాల్సిందిగా ప్రభుత్వానికి శశిధర్ రెడ్డి సూచించారు. ఈ వరద దెబ్బకు మరిన్ని అంటు రోగాలు ప్రవేశించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, పారిశుద్ధం పడకేయకుండా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి, అంటూ రోగాలు ప్రబలకుండా చర్యలు చెపట్టాలన్నారు. ముఖ్యమైనటువంటి ధర్మం ఈ ప్రభుత్వాన్ని వరద బాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు కూడా ముందుకు రావాలని కోరారు. ఈ సమయంలో మానవత్వం చూపాల్సిన సమయం అసన్నమైనదని, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, కార్పొరేట్ సంస్థలు, కార్పొరేట్ హాస్పిటలు, స్వచ్ఛంద సంస్థలు, సినీ ప్రముఖులు, సెలబ్రిటీలు, వ్యాపార సంస్థలు ఈ విధంగా ప్రతి ఒక్కరు ముందుకొచ్చి బాధితులను ఆదుకోవాల్సిన సమయమన్నారు. ఇప్పటికే అనేక ఉద్యోగ సంఘాలు, ఇతర సంఘాల వారు పెద్ద ఎత్తున విరాళాలు సమర్పించడం హర్షణీయం అన్నారు. నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న వరద బాధితులకు ఆపన్న హస్తం అందించడం, మన కనీస ధర్మం అని, వరద బాధితులకు అప్పన్న హస్తం అందించడం మన కనీస ధర్మం, ప్రతి ఒక్కరూ విధిగా ఉదారంగా వారికి సహాయపడాలని, సహాయ చర్యల్లో ప్రభుత్వానికి తమ వంతు తోడ్పాటు అందిస్తూ వీలైనంతగా ప్రజలకు ప్రజాజీవనం తిరిగి గాడిన పడేవిధంగా సహకరించవలసిందిగా శశిధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## నీటి ప్రవాహంలో గల్లంతైన ముంబై వాసి

**అక్షర విజేత ఆర్మూర్ :** బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండలంలో గల శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ తిలకించడానికి ముంబై కి చెందిన ఫిరోజ్ 28, అనే వ్యక్తి తన స్నేహితులతో ఆదివారం ఉదయం ఎస్సారెస్పీ తిలకించేందుకు వెళ్లి, గోదావరి నది నీటిలో దిగడానికి పొరపాటున ప్రయత్నించగా నీటి ప్రవాహానికి గోదావరి నదిలో ఫిరోజ్ అనే వ్యక్తి గల్లంతయ్యారు. ఈ సంఘటన ఆదివారం మధ్యాహ్నం ప్రాజెక్టు ప్రాంతంలో గోదావరి వద్ద జరిగింది. ఫిరోజ్ అనే వ్యక్తి తన స్నేహితుల ముందే గోదావరి నదిలో కొట్టుకుపోవడంతో వారు కాపాడ్డానికి ప్రయత్నం చేసి విఫలమయ్యారు. ఫిరోజ్ అనే వ్యక్తి ముంబై నుండి ఇటీవలే తన బంధువులైన జగిత్యాల జిల్లా మెట్పల్లి కి విచ్చేశారు. ఫిరోజ్ అనే



వ్యక్తి గోదారి నదిలో కొట్టుకుపోవడంతో మెండోర మండలపోలీసులకు సమాచారం అందించారు. శనివారం రాత్రి నుంచి ప్రాజెక్టు గేట్లు ఎత్తివేయడంతో లక్ష క్యూసెక్కుల నీరు గోదావరిలోకి వదలడం దీంతో యువకుడు గల్లంతైన ఆచూకీ సాయంత్రం వరకు లభించలేదు.

## గీత కార్మికుడికి గాయాలు

అక్షరవిజేత,చొప్పదండి:చొప్పదండి పట్టణానికి చెందిన పూదరి లక్ష్మయ్య వయస్సు 50 సంవత్సరాలు



ప్రమాదవశాత్తు ఈత చెట్టు నుండి పడి తీవ్ర గాయాలయ్యాయి. గీతా కార్మిక వృత్తి చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న పూదరి లక్ష్మయ్య ఆదివారం ఈత చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారీ కింద పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి లక్ష్మయ్యను వెంటనే కరీంనగర్ లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈత చెట్టు పైనుండి పడిన లక్ష్మయ్యకు తీవ్ర గాయాలయ్యాయని పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు పెరుమండ్ల గంగయ్య తెలిపారు.

## పాన్ ఇండియా ఐకానిక్ అవార్డ్ - 2024 అందుకున్న ఏర్గట్ల ఉపాధ్యాయుడు

అక్షర విజేత ఏర్గట్ల: ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్




ఫెడరేషన్ ఆధ్వర్యంలో గుంటూరులోని కెన్నెడీ నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించిన ఎడ్యుకేషనల్ కాన్ఫరెన్స్ మరియుఅవార్డ్ సెర్మనిలో జిల్లా పరిషద్ హైస్కూల్ ఏర్గట్ల కు చెందిన భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు గాండ్ల రాజశేఖర్ గారు పాన్ ఇండియాఐకానిక్ టీచర్ అవార్డ్స్ 2024ని అందుకున్నట్లు పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి గారు తెలిపారు.ఈ ఎడ్యుకేషన్ కాన్ఫరెన్స్ లో వివిధ రాష్ట్రాలకు చెందిన టీచర్లను కలుసుకోవడం, అక్కడ అవార్డు అందుకోవడం సంతోషాన్నిచ్చిందని ఉపాధ్యాయుడు రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మునీర్, ప్రసాద్, పవన్, సమిత %ా% .శ్రీనివాస్ ,విజయ్ కుమార్, రాజేందర్, రాజనర్సయ్య, ఇందిరా, గంగాధర్, ప్రవీణ్ కుమార్ ,జ్యోతి ,కే .శ్రీనివాస్, సబిత,కోమలి మరియు విద్యార్థిని విద్యార్థులు రాజశేఖర్ సార్ ని అభినందించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

అక్షరవిజేత,చొప్పదండి:చొప్పదండి పట్టణంలో ఆదివారం ఉదయం 10 గంటలకు చొప్పదండి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యమైన ఆదేశాల మేరకు చొప్పదండి పట్టణానికి చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భూమా రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్ ,కౌన్సిలర్లు కొట్టా అశోక్ మానస గంగయ్య గౌడ్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గుంటి స్వరూప సంభోజి సునీల్ సీనియర్ నాయకులు గుర్రం రమేష్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ గుర్రం రాజేందర్ రెడ్డి మాజీ సర్పంచి గుంటిమల్లయ్య కొట్టే లక్ష్మణ్ బొడిగ తిరుపతి నెల్లి సంతోష్ పాల్గొన్నారు



# జోస్ అలుక్కాస్ సేవలు అభినందనీయం

**నగర మేయర్ దండు నీతు కిరణ్**

**మేయర్ చేతుల మీదుగా ప్రభుత్వ పాఠశాలకు డిజిటల్ బోధన సామాగ్రి అందజేత**



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : సువర్ణ వజ్రాభరణాలవ్యాపార రంగంలో అగ్రగామి ఉన్న జోస్ అలుక్కాస్ జువెలరీ సంస్థ ప్రభుత్వ పాఠశాలకు చేయూతను అందించడం అభినందనీయమని నగర మేయర్ దండు నీతూ కిరణ్ అన్నారు. ఆదివారం జోస్ అలుక్కాస్ జువెలరీ షోరూంలో సి ఎస్ ఆర్ ఫండ్ ద్వారా ప్రభుత్వ పాఠశాలకు డిజిటల్ బోధన సామాగ్రి అందజేత చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన నగర మేయర్ దండు నీతూ కిరణ్ మాట్లాడుతూ జోస్ అలుక్కాస్ 60 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ పాఠశాలకు సిఎస్ఆర్ పండ్ ద్వారా వసతులు కల్పిస్తుందన్నారు. ఖలీల్ వాడి ప్రభుత్వ పాఠశాలకు రూ. 2.80 లక్షల విలువచేసే డిజిటల్ టీవీలు, సీసీ కెమెర సిస్టం, ఫర్నిచర్ తదితర వసతులు అందజేశారని వివరించారు. అలాగే జండాగల్లి ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు రూ. ఒక లక్ష 92 వేల రూపాయల వ్యయంతో డిజిటల్ స్మార్ట్ టీవీ, మైక్ సెట్, మినరల్ వాటర్ ప్లాంట్, బుక్ సెల్ఫ్ అందజేయడం జరిగిందన్నారు. దీంతో నిరుపేద విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. సహకారం అందించిన సంస్థ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయా పాఠశాల హెడ్మాస్టర్లకు సిఎస్ఆర్ పండ్ చెక్కులను నగర మేయర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ధనీష్, అసిస్టెంట్ మేనేజర్ సజయ్, అకౌంట్స్ మేనేజర్ సజేష్, ప్రభుత్వ పాఠశాల హెడ్మాష్టర్లు రాంచందర్ గైక్వాడ్, వాసుదేవరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంట నష్టం అంచనా వేయడంలో

# అధికారులు పూర్తిగా విఫలం

**ప్రజలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**వరద విపత్తు కరోనా కంటే తీవ్రమైతే కాదు**

**వచ్చే వర్షాలను ఆపలేకపోవచ్చు కానీ..సకనీస నివారణ చర్యలు ఏవి.?**

**కోదాడ ప్రజలు ఇబ్బంది పడుతుంటే**

**హైదరాబాదులో మకాం ఏమిటి..?**

**కోదాడ మాజీ ఎమ్మెల్యే ఘాటు విమర్శలు**



అక్షరవిజేత కోదాడ. పంట నష్టం అంచనా వేయడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సూర్యాపేట జిల్లా కోదాడలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. వరద విపత్తు కరోనా కంటే తీవ్రమైతే కాదని, వచ్చే వర్షాలను ఆపలేకపోవచ్చు కానీ, కనీస నివారణ చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. వరద బాధిత గ్రామాల్లో తక్షణ సహాయం అందించడంలో ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. కోదాడ ప్రజలు ఇంత ఇబ్బంది పడుతుంటే హైదరాబాదులో మాకాం ఏమిటని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని అధికార పార్టీ నాయకులు చెప్పింది రాసుకుంటున్నారు. ఇది ముమ్మాటికి అన్యాయం, నిజమైన పంట నష్టం కలిగిన రైతులను ఆదుకోవాలి. అసలే వరదలు ఆపై విష జ్వరాలు నియోజకవర్గ వ్యాప్తంగా పారిశుద్ధం అస్తవ్యస్తం. కాగా కోదాడ ప్రభుత్వాసుపత్రి కనీస రక్త పరీక్షలు చేయడం లేదు. చేసిన మూడున్నర రోజులకు రిజల్ట్ వస్తుంది. దీంతో అప్పులు చేసి ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రి వైపు వెళ్లాల్సిందే, అందుకే మళ్ళీ పాత సామెత నేను ఫోను బిడ్డో సర్కారు దావఖానకు..అన్నచందగా ఉందనీ తెలిపారు. కలెక్టర్ వద్ద ఐదు కోట్ల నిధులు ఉన్న రెండు కుటుంబాలకు మాత్రమే ఐదు లక్షల రూపాయల చొప్పున పంపించారు. మరి మిగతా డబ్బులు బాధిత గ్రామాలలో ప్రజలకు ఎందుకు వినియోగించడం లేదని ప్రశ్నించారు. వరద బాధిత గ్రామాల్లో ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి సహాయం అందాలి. చనిపోయిన పశువులకు, పంట నష్టం పూర్తిస్థాయిలో అంచనా వేయాలనీ బిఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

## కొలువుదీరిన గణనాథుడు

**పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో**

**ఉచితంగా వినాయక విగ్రహాల పంపిణీ.**



అక్షర విజేత,నిజామాబాద్ సిటి : జిల్లాల్లో వినాయక నవరాత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రజలు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన మంటపాల్లో కొలుదీరిన బొజ్జ గణపయ్య ప్రతిమలు శనివారం తొలి పూజలందుకున్నాయి.. శరణు. శరణు లంబోదర అంటూ భక్తులు తమ ఇళ్లల్లో పూజలు నిర్వహించారు. శోభాయాత్రలు, ర్యాలీలతో వినాయకుడిని ప్రతిష్ఠించారు. పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. జై జై గణేశా....గజానన్ మహారాజ్ కీ జై జై... అంటూ వేడుకొన్నారు. వాడవాడలా లంబోదరుడి ప్రతిష్ఠలు నిర్వహించారు. భక్తులు గణేష్ దీక్షలు చేపట్టారు. భక్తులు గణేష్ స్మరణతో నగరం మార్మోగింది. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా శనివారం వినాయక విగ్రహాలను నెలకొల్పారు. ఉదయం నుంచి నగరంలో వేలాదిగా విగ్రహాలను మేళతాళాలతో ఆయా మండపాలకు తీసుకువచ్చి ప్రతిష్టించారు. బ్యాండు మేళాలు కోలాహలంగా ఊరేగింపు నిర్వహించారు. పలు సంఘాల గణపతి మండలాల్లో ఒకే రకమైన దుస్తులను ధరించి చూపరులను అకట్టుకున్నారు. నగరంలో అనాదిగా వస్తున్న సాంప్రదారుం కొనసాగిస్తూ పెద్ద రామ్ మందిరాల వద్ద పూజలు నిర్వహించి అయా మండపాలకు వినాయక విగ్రహాలను తరలించారు. గణపతి మండల నిర్వాహకులు ప్రత్యేకంగా అలంకరించిన గద్దెలపై ప్రతిష్టాపన చేశారు. పలు ప్రాంతాల్లో సమీపాన ఉన్న ఆలయాల వద్దకు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి అయా మండపాలకు తరలించారు. ఉదయం నుంచి రాత్రి వరకు విగ్రహా ప్రతిష్టా పనులు కొనసాగాయి. నగరంలోని గాజుల పేట్, శివాజీ నగర్, వినాయక్ నగర్, కుమార్ గల్లీ వర్ని చౌరస్తా, మున్నూరు కాపు సంఘం దుబ్బ,పోచమ్మ గల్లి తదితర ప్రాంతాల్లో విగ్రహాలను ఏర్పాటుచేశారు. నగరంలో పలు కాలనీల్లో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంవత్సరం కాలనీలలో వినాయక మండపాలు ఏర్పాటు చేశారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని వినాయక ఆలయాలలో ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్వర్యంలో అర్చకులు విశేష పూజలు చేశారు. సార్వజనీక్ గణేష్ మండలి బంటు గణేష్ అధ్వర్యంలో విశేష పూజ కార్యక్రమం నిర్వహించారు. గణపతికి పంచామృతాభిషేకం నూతన వస్త్రాలంకరణ చేశారు. ఆలయ అర్చకులు పశుపతి శర్మ అధ్వర్యంలో వినాయక వ్రతం నిర్వహించారు. గాయత్రి నగర్, సిద్ధి వినాయక, బ్రహ్మపూరిలోని వరసిద్ధి వినాయక, గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు, రఘునాథ చెరువు వద్ద గల వినాయక ఆలరుంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రారంభమైన గణపతి మాలాధారణ దీక్షలు వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయక మూల ధారణ దీక్షలు ప్రారంభమయ్యాయి.ఉదయాన్నే భక్తులు గణపతి అలయాలకు దేరుకుని మూల ధారణ దీక్షను చేపట్టారు. వీరు 11 రోజుల దీక్ష చేపడతారని పండితులు తెలిపారు. లక్ష్మీ గణపతి అలయం, సార్వజనిక్ అలయం సిద్ధి వినాయక ఆలయాల్లో గణపతి మూల ధారణను చేపట్టారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# ఖేడ్ ప్రాంతానికి వరించిన తెలంగాణ పద్యసారస్వత విశిష్టపురస్కారాలు

అక్షర విజేత, నారాయణఖేడ్:నిరంతరం సాహిత్య సేవలో ముందుంటూ తెలుగు హిందీ సాహిత్యంలో విశేషమైన కృషి చేసినటువంటి సాహిత్యవేతలు నారాయణ ఖేడ్ ప్రాంతం సాహితీ వేత్తలు, మన్మధ కిషోర్ , చంద్రశేఖర్ ఆచార్య, లకు తెలంగాణ పద్యసారస్వత విశిష్టపురస్కారాలను రవీంద్ర భారతిలో జాతీయ సాహిత్య పరిషత్ తెలంగాణ అధ్యక్షులు ఆచార్యకసిరెడ్డి,డి యన్ ప్రసాద్ తెలంగాణ ప్రముఖ పత్రిక ప్రధాన సంపాదకులు, జివి శ్యామ్ ప్రసాద్ లాల్ పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్, ఆకెళ్ళ రాఘవేంద్రరావు ఫౌండర్ ఈ గురుకులం ఐఏస్ రసగీతి అధ్యక్షులు మహారెడ్డి మైపాల్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన నారాయణఖేడ్ లో నిరంతరం సాహితీ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మాతృభాష పై మమకారం చాటుతున్న వీరందరూ గొప్పవారన్నారు. కాళోజి జయంతి, దాశరథి శతజయంతి ఉత్సవాలు, గురు పూజోత్సవం సందర్భంగా కవులను



కళాకారులను ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్యసారస్వత పీఠం అధ్యక్షులు అవుసల భాను ప్రకాష్ ఆధ్వర్యంలో ట్రేడింగ్ పద్యాల సంచిక ఆవిష్కరణ చేశారు. పలువురు నారాయణ ఖేడ్ సాహితీ సంస్థ సభ్యులు రాజయ్య ఆచార్య, జగదీష్ ఆచార్య తదితరులు పాల్గొన్నారు.

# దేశ రక్షణకు యువతను తయారు చేయడే లక్ష్యం

### జిల్లా కేంద్రంలో సాయి వైష్ణవి సైనిక్ అకాడమి ప్రారంభం

### తల్లుల చేతుల మీదుగా ప్రారంభించిన నిర్వహకులు

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :సూర్యాపేటః దేశ రక్షణకు నేటి తరం యువతను తయారు చేయడమే లక్ష్యంగా సాయి వైష్ణవి సైనిక్ అకాడమి పని చేస్తుందని మేనేజింగ్ డైరెక్టర్ గొట్టిపర్తి శ్రీకాంత్, అకాడమిక్ డైరెక్టర్ గుడిపూడి కృష్ణ లు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంకు వెళ్లే దారిలో సాయి వైష్ణవి సైనిక్ అకాడమిని వారి తల్లులు గొట్టిపర్తి భిక్షమమ్మ, గూడిపుడి వెంకమ్మల చేతుల మీదుగా ప్రారంబోత్సవం చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను క్రమశిక్షణతో ఉండేలా, పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చేలా శిక్షణ ఇస్తామన్నారు. తమ అకాడమిలో సైనిక్ స్కూల్ తో పాటు రాష్ట్రీయ మిలటరీ స్కూల్, నవోదయ స్కూల్ లలో ఎంట్రన్స్ పరీక్షలకు శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ పరీక్షలకు జనవరి 2025 వరకు 12, 15 సంవత్సరాల లోపు ఉన్నవారు అర్హులని తెలిపారు. తమ అకాడమిలో వారం రోజుల పాటు సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు డెమో తరగతులు



నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి క్రమశిక్షణతతో ముందుకు సాగేలా తీర్చిదిద్దుతామన్నారు. అకాడమి ప్రారంభోత్సవంలో జబర్దస్త్ టీం సభ్యులు సందడి చేశారు. వారు చేసిన స్కీట్ లు విద్యార్థులు, సభికులను అలరించాయి. ఈ కార్యక్రమంలో అనంతుల వెంకన్న గౌడ్, జబర్దస్త్ టీం సభ్యులు వెంకి మంకి, చిత్రం శ్రీను, వినోదిని, హరిత, చిట్టిబాబు, నాగతేజ, నాగిరెడ్డి, లండన్ డ్రాయర్, పిట్టల శ్రీకాంత్, కరుణకర్, వంశీ, సాయి చరణ, విద్యార్థులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# ఉచితంగా వెయ్యి గణేష్ మట్టి విగ్రహాలను పంపిణీ చేసిన డాక్టర్ విజయానంద్.

అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి.భైంసా దత్త సాయి నర్సింగ్ హెూమ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్. చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ విజయానంద్ మరియు డాక్టర్ వర్ష విజయానంద్ స్త్రీ వైద్య నిపుణులు. సంతోష్ కుమార్ వారి ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాలు చేస్తున్నట్టు పలువురు పేర్కొన్నారు. డాక్టర్ వర్ష విజయానంద్ స్త్రీ వైద్య నిపుణులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుని తయారుచేసి స్వచ్ఛందంగా ఇస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుత కాలంలో ఆయిల్ పెయింటింగ్ ఉపయోగించడం వల్ల పర్యావరణం దెబ్బతింటుందని మళ్లీ వాటిని తీసుకువెళ్లి చెరువుల లో నిమజ్జనోత్సవం చేయడం వల్ల అక్కడికి పశువులు నీరు తాగిచనిపోవడం జరుగుతుందని అలాగే మత్స్యకారులకు చేపలకు ఇబ్బందికరంగా మారుతుందని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా తమ వంతుగా బాధ్యతను కొనసాగిస్తున్నట్టు తెలిపారు. హిందూ సంప్రదాయ ప్రకారం భావితరాలకు మట్టి వినాయకుడి యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూనే 1000 మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్టు తెలిపారు.డాక్టర్ విజయానంద్ చిన్నపిల్లల వైద్య నిపుణులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా తమ వంతు కృషి చేస్తున్నట్టు పేర్కొన్నారు గత ఏడు సంవత్సరాలుగా ఈ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని రాబోయే రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుని తయారుచేసి పూజించాలని తెలిపారు.దీనివల్ల పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని దీనిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుని పూజించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగేష్ మరియు సుదర్శన్ పటేల్ దత్త సాయి నర్సింగ్ హెూమ్ సిబ్బంది.మిత్ర బృందం పట్టణ ప్రజలు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



# కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కలిసిన ఎల్కతుర్తి మండల బీజేపీ నాయకులు..

అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్ ఎల్కతుర్తి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి ఆద్వర్యంలో మండల పార్టీ నాయకులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ గారినీ కరీంనగర్ లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలు పరిష్కరించాలని కేంద్ర మంత్రి సంజయ్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని , ఈ సందర్భంగా వినతి పత్రంఅందజేసినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లేపాటి మధుకర్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు హంబిరు శ్రీనివాస్, మండల పార్టీ కార్యదర్శులు సుకినే సుధాకర్, కొమ్మిడి లచ్చిరెడ్డి, కిసాన్ మొర్చ మండల అధ్యక్షుడు ఆవుల రాజు, నాయకులు మంతుర్తి సమ్మయ్య, హింగే దేవరావు, రజినీకాంత్, రాజు, ఇంకా తదితరులు పాల్గొన్నారు.



# ఉరురూరా కొలువుదీరిన బొజ్జ గణపయ్య..

అక్షరవిజేత,కంగ్టి :మండల వ్యాప్తంగా వినాయక చవితిని శనివారం వైభవంగా జరుపుకున్నారు. వాడవాడలా మేళ



తాళాలతో భక్తులు తోడురాగా బొజ్జ గణపయ్య ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల్లో కొలువుదీరాడు. దీంతో ఆయా మండపాల వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి గణపయ్యను తనివితీరా భక్తులు దర్శించుకున్నారు. విభిన్న రూపాలలో కొలువుదీరిన గణపయ్య విగ్రహాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. ప్రజలకు ఇబ్బంది కలిగించేలా అర్ధరాత్రి దాటిన తరువాత భారీ శబ్దం వచ్చేలా మైకుల సౌండ్ ఉండొద్దని పోలీసులు సూచిస్తున్నారు. అసాంఘిక కార్యక్రమాలకు చోటు లేకుండా నవరాత్రులను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచిస్తున్నారు.

# ప్రజలు క్షేమం కోసం వినాయకుని దర్శించుకున్న ఎమ్మెల్యే కుటుంబం



అక్షర విజేత,నారాయణఖేడ్ : నారాయణఖేడ్ పట్టణ కేంద్రంలొ ఆదివారం ఆర్ ర్టీసీ బస్ స్టాండ్ ముందు వినాయక చవితి సందర్భంగా వినాయకుడి దర్శించుకునీ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అనుపమ కుటుంబ సభ్యులుపట్లోల చంద్రశేఖర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి , దర్శించుకున్నరు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ..,... ఖేడ్ ప్రజలు క్షేమం కోసం వినాయకుని దర్శించుకుని కుటుంబ సమేతంగామొక్కుకున్నామన్నారు.ఈ కార్యక్రమం లో సంతోష్,రాజు, సంజీవ్ పాటిల్, దీపక్ రెడ్డి, దిలీప్ రెడ్డి బి రాజు,సంగ్రామ్ .జేమ్స్ రాథోడ్ , పండు. జైపాల్ రెడ్డి, సంతోష్, ప్రవీణ్ గౌడ్, విగ్నేష్,జగదీష్, విష్ణు, ప్రశాంత్,తదితరులు దర్శించుకున్నారు.

# సిపిఐ చిరంజీవిని సన్మానించిన సిద్ధి వినాయక యూత్

అక్షర విజేత,నారాయణఖేడ్ : ఖేడ్ మండలం లోని హనుమంతరావుపేట్ గ్రామంలో శ్రీ సిద్ధి వినాయక యూత్ గణేష్ విగ్రహం సందర్శించిన సందర్భంగా శ్రీ సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో సిపిఐ చిరంజీవి జిల్లా నాయకులుగా ఎన్నికైనందున ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగప్ప పటేల్ వార్డ్ మెంబర్, రాఘవులు గ్రామస్తులు యూత్ సభ్యులు ఉదయ్ కుమార్,కొండ సంతోష్,నాగ మల్లేష్, రాజు పటేల్,ఉద్గిర్ సత్యనారాయణ, గొల్ల సాయిలు, నిఖిల్,విశాల్, విక్రాంత్ తదితరులు పాల్గొన్నారు.



## నవరాత్రుల సందర్భంగా ఎస్పీని కలిసిన ముత్తైదువులు.



అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి.నవరాత్రుల సందర్భంగా భైంసా పట్టణములోని కిసాన్ గల్లి వినాయకుని పూజలు కోసం వచ్చిన ముత్తైదువులు జిల్లా తొలి మహిళా ఎస్పీ జానకి షర్మిల ని కలిశారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ను కలిసి ముత్తైదువులు ఆశీర్వదించారు. జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల వినాయకుడి పూజలు చేశారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీని ముత్తైదువులు కలవటం వల్ల వారు చాలా సంతోషం వ్యక్తం చేశారు. మరియు పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల.భైంసా ఏఎస్పి అవినాష్ కుమార్. పట్టణ సీఐ రాజారెడ్డి. పట్టణ ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజాదర్బార్ సేవలో పాల్గొన్న కార్పోరేటర్ జక్కుల దంపతులు



అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్ కాజీపేట పట్టణం, 62వ డివిజన్ విష్ణుపురిలో స్వయంభుశ్రీశ్వేతార్కమూలగణపతిలి దేవాలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు ఘనంగా నిర్వహించిన విశిష్ట పూజ మరియు రాజాదర్బార్ సేవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జక్కులదంపతులు జక్కుల రమరవీందర్ యాదవ్ 62వ డివిజన్ కార్పొరేటర్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు...ఈ కార్యక్రమంలో భాగంగా భరతనాట్యం చేసిన చిన్నపిల్లలకు ఆశ్వేతార్క గణపతి దేవుడి చిత్రపటాలను కార్పొరేటర్ గారి చేతులమీదుగా వారికి బహుమతి అందజేయడం జరిగింది... ఈ సందర్భంగా కార్పొరేటర్ జక్కుల మాట్లాడుతూ గణపతి ఆశీస్సులతో కాజీపేట పట్టణ ప్రజలు, 62వ డివిజన్ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఉండాలని అలాగే వారు చేపట్టే అన్ని కార్యాలు ద్విగ్విజయంగా జరగాలని మనస్ఫూర్తిగా గణపతిని వేడుకున్నారు...ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు ఐనవోలు రాధాకృష్ణశర్మ, భక్తులు, దేవాలయ సిబ్బంది స్థానికులు, పాల్గొన్నారు.

## రైతులు ఆత్మహత్య యత్నం..

అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్ రేవంత్ రెడ్డి మాకు రుణమాఫీ చేయకపోతే పురుగుల మందు తాగి సచ్చిపోతాం అని దామెర మండల రైతులు ఆందోళన చేపట్టరు, వరంగల్ నగరంలోని కెనరా బ్యాంక్ ముందు తమకు రుణమాఫీ కాలేదు అంటూ, పురుగుల మందు డబ్బాలు పట్టుకోని ఆందోళన చేశారు,



# భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారులు బ్రిడ్జిలు పంటల నష్టం పై అంచనాలను సిద్ధం చేయాలి

### జిల్లా ప్రత్యేక అధికారి భవేష్ మిశ్రా.



అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధిఆదివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాలు. వరదలతో దెబ్బతిన్న పంటలు. రహదారులు.నివాస గృహాలు. శాఖల వారీగా జరిగిన నష్టం పై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ఆయన అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ భారీ వర్షాలు. వరదలతో జరిగిన నష్టం పై అంచనాలతో రిపోర్టర్లను తయారు చేయాలని ఆదేశించారు. భారీ వరదలతో జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా కృషి చేసిన కలెక్టర్, జిల్లా యంత్రాంగాన్ని ఆయన అభినందించారు. పంటలు నష్టపోయిన రైతులకు, నివాస గృహాలు పాక్షికంగా, పూర్తిగా కూలిపోయిన బాధితులకు పూర్తి సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇంటిలో నివాసం ఉంటున్న వారిని వెంటనే ఖాళీ చేయించాలని సూచించారు. రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించి రహదారులు, బ్రిడ్జిలకు జరిగిన నష్టాన్ని పక్కాగా నమోదు చేసి రిపోర్టులను అందజేయాలని ఆదేశించారు. పాఠశాలలు, పంచాయతీ భవనాలు, అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలకు తదితర వాటికి సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి జరిగిన నష్టం వివరాల రిపోర్టును అందజేయాలన్నారు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భారీ వర్షాలకు శాఖల వారిగా జరిగిన నష్టాన్ని వివరించారు. జిల్లాలో సెప్టెంబర్ 1న 127%ఎఎ%, 2న 86%ఎఎ%, 3న 90%ఎఎ% వర్షపాతం నమోదయింది తెలిపారు. భారీ వర్షాలు, వరదలతో కుభీర్, బైంసా, మామడ, కడెం, లక్ష్మణ చందా మండలాలలో అధిక నష్టం జరిగిందని వివరించారు. జిల్లాలోని గడ్డనవాగు, కడెం, స్వర్ణ ప్రాజెక్టులలో భారీ వరదలతో ఇన్ ఫ్లో పెరగడంతో గేట్లు ఎత్తి దిగువకు నీరును విడుదల చేయడం జరిగిందని వివరించారు. పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలకు ముందస్తు సమాచారం అందించడంతో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరుగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో భారీ వర్షాలతో 966 హెక్టర్ లలో పాక్షికంగా వివిధ పంటలకు నష్టం జరిగిందని, వ్యవసాయ శాఖ ద్వారా పూర్తి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. పంచాయతీరాజ్ శాఖ 75 రహదారులు పాక్షికంగా దెబ్బతిన్నాయని తెలిపారు. అలాగే రోడ్డు భవనాల శాఖ 30 రహదారులకు వరదతో నష్టం వాటిల్లిందని తెలిపారు. భారీ వర్షం నమోదైన మండలాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో వర్షపు నీరు చేరడంతో రోగులకు సమీప ఆసుపత్రులకు తరలించి వైద్య చికిత్సలను అందించడం జరిగిందని తెలిపారు. విద్యాశాఖ 117 పాఠశాలలలో స్లాబ్ లీకేజీ, పహరి గోడలు కూలిపోవడం జరిగిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులను ఇప్పటివరకు 75 శాతం పూర్తి చేయడం జరిగిందని మిగిలిన పనులను వెంటనే పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నిర్మల్, బైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీల పరిధిలో భారీ వర్షాలతో దెబ్బతిన్న సిసి రోడ్లు, మురుగునీటి కాలువలు, నష్టం జరిగిన పురాతన భవవనాలు తదితర అంశాలను వివరించారు. విద్యుత్ శాఖ ద్వారా భారీ వర్షాలతో 83 పోల్స్ నష్టం జరిగితే ఇప్పటివరకు 63 పోల్స్ ను సరిచేసి నిరంతరం విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. అలాగే భారీ వర్షాలతో కొన్ని చోట్ల మిషన్ భగీరథ పైప్ లైన్ పక్షికంగా దెబ్బతిన్నదని వివరించారు. జిల్లాలో భారీ వర్షాలతో శాఖల వారీగా జరిగిన నష్టాన్ని క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టి అంచనాలతో పూర్తి నివేదికనకు సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ జిల్లా ప్రత్యేక అధికారికి వివరించారు. అంతకుముందు భారీ వర్షాలతో దెబ్బతిన్న రహదారులు, డ్రైనేజీలు, బ్రిడ్జిలు, నివాస గృహాలకు సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ ను జిల్లా ప్రత్యేక అధికారి, కలెక్టర్ తిలకించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డిఆర్ఓ భుజంగరావు, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగులకు సన్మానం



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి : నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవము ను పురస్కరించుకొని సన్మాన కార్యక్రమాన్ని పెన్షనర్స్ ల భవన్ లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జిలకర రామస్వామి జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వివిధ డిపార్ట్మెంట్లలో పనిచేసి రిటైర్డ్ అయిన వారిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించడం అభినందనీయం అని తెలియజేశారు రిటైర్డ్ అయిన వారందరూ సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని తెలియజేశారు సన్మాన గ్రహీతలైన విశ్రాంత ఉద్యోగులకు నేరేడుచర్ల లయన్స్ క్లబ్ తరఫున శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేశారుఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి కోశాధికారి ఎస్ కే యూసుఫ్ మాజీ ఆర్సి సుందరి నాగయ్య చార్టర్ ప్రెసిడెంట్ కొనతం సీతారాం రెడ్డి పూర్వ అధ్యక్షులు పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథ్ మూలగుండ్ల వెంకట్ రెడ్డి మాతంగి సైదులు చిలక రాజు శ్రీను గంట రంగారెడ్డి ఉప్పాల లక్ష్మారెడ్డి సత్యనారాయణ కొప్పుల రంగారెడ్డి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సిహెచ్ పూర్ణచంద్ర రెడ్డి కార్యదర్శి సత్యనారాయణ కోశాధికారి బండి బుద్ధారెడ్డి మొదలగు వారు సన్మాన గ్రహీతలైన పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి కొప్పుల రంగారెడ్డి నిమ్మల పాండురంగయ్య మెంచ్ శ్రీరాములు ఇంజమూరు వెంకటమ్మ లను సన్మానించారు సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ రిటైర్డ్ అయినా మాలాంటి వారిని లయన్స్ క్లబ్ గుర్తించి సన్మానించినందుకు క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఏడుపాయల్లో ఉప్పొంగుతున్న మంజీర

### 8 రోజులుగా జలదిగ్బంధంలోనే ఏడుపాయల ఆలయం

### రాజగోపురంలో పూజలందుకుంటున్న వనదుర్గా దేవి

### దర్శించుకుంటున్న భక్తజనం

అక్షరవిజేత,పాపన్నపేటతెలుగు రాష్ట్రాలలో అత్యంత ప్రసిద్ధిచెంది దేదీప్యమానంగా వెలుగొందుతున్న శ్రీ ఏడుపాయల వనదుర్గాభవానీ మాత ఆలయం గత 8 రోజులుగా జలదిగ్బంధంలోనే ఉంది. సింగూర్ నుండి నీరు ఉదృతంగా రావడంతో గణపురం ప్రాజెక్టు మీదుగా ఏడుపాయల ఆలయ ప్రదానం ఆలయం ముందు నుండి మంజీర ఉగ్రరూపంతో పరవళ్ళు తొక్కుతోంది. భక్తుల దర్శనార్థం రాజగోపురంలో వనదుర్గాదేవి అమ్మవారిని ఏర్పాటు చేయగా భక్తులు దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆదివారం భక్తులు పోటెత్తారు. భక్తులు పెద్దయెత్తున తరలి రావడంతో ఏడుపాయల భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం విశేషముగా తరలివచ్చిన భక్తులు రాజగోపురంలోని అమ్మవారికి కుంకుమార్చన, విశేశాలంకరణ పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం మంగలవాయిద్యం, వనదుర్గాదేవి అమ్మవారికి పంచామృతంతో అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి ని దర్శించుకొని ఒడిబియ్యం, కొబ్బరికాయలు, గాజులు, రవికలు, చీరలు, నిమ్మకాయలు,స్వీట్లు, ఫలాలు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. కొందరు భక్తులు కోళ్లు, మేకలు బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. హైదరాబాద్, మహారాష్ట్ర, కర్ణాటక, తదితర ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈఓ చంద్రశేఖర్, ఆలయ సిబ్బంది చర్యలు తీసుకున్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# కాళోజి కాలక్షేత్రం 90 శాంతం పనులుపూర్తి చేసిన ఘనత బిఆర్ఎస్ దే..

**మేము చేసింది చెప్పుకోలేకపోయాం...**

**కాంగ్రెస్ వాళ్ళు చేయంది కుడా చెప్పుకుంటున్నారు....**

**మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్..**

అక్షర విజేత హన్మకొండ బ్యూరో చీఫ్
బాలసముద్రం పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేస్తున్న ప్రారంభోత్సవాలు, ఉద్యోగ నియామకాలు అన్నీ కెసిఆర్ ఇచ్చినవే... ఫోటోలకు ఫోజులు మాత్రం కాంగ్రెస్ ముఖ్యమంత్రి, ప్రజా ప్రతినిధులు ఇస్తున్నారు, అవగాహన లేని కాళోజీ గురించి తెలవని, కాళోజీ మిత్ర మండలి తో సంబంధం లేని అడ్డి మారి గుడ్డి దెబ్బలో గెలిచిన ఇక్కడి స్థానిక ఎమ్మెల్యే ఏమేమోమాట్లాడుతున్నాడు,అని దాస్యం అన్నారు, అదేవిదంగా కాళోజీ కళాక్షేత్రం బీజం నాటింది బీఆర్ఎస్ పార్టీ నే... నాడు కాళోజీ మిత్ర మండలి నవీన్ , విద్యార్థి , అశోక్ ,రామ శాస్త్రి లాంటి కవులు కాళోజి స్మారక కేంద్రం కావాలని అడిగారు ఆనాడు కెప్టెన్ లక్ష్మి కాంతారావు స్కూల్ ఆడిటోరియంలో కాళోజీ జయంతి ఉత్సవాలు చేస్తుంటే...అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కి వరంగల్ డీ ఐ జీ బిల్డింగ్ ఎదురుగా గల 300 గజాల ప్రభుత్వ స్థలం ఇవ్వాలని కొరరాణి..వారితో కలిసి నాటి మున్సిపల్ కమిషనర్ , కలెక్టర్ , మంత్రి , ముఖ్యమంత్రి లను కాళ్ళ చెప్పులు అరిగేలా తిరిగాం. నాడు పాలకులు కోరాము చూద్దాం, చేద్దాం అన్నారే తప్ప స్థలం ఇవ్వలేదు అని,అంతేకాకుండాఈ విషయంలో నాడు 2012లో కెసిఆర్ గారిని కలవడం జరిగింది

తెలంగాణారాష్ట్రం ఏర్పడగానే రవీంద్ర భారతిని తలదన్నేల 300 గజాల్లో కాదు 3000 గజాల్లో కాళోజీ కళాక్షేత్రం నిర్మిద్దాం అని కెసిఆర్ అన్నారు అని తెలిపారు,అన్నట్టుగానే కాళోజీ కళాక్షేత్రం పెద్ద స్థాయిలో, అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించడం జరిగింది. కాలోజీ కళాక్షేత్రం నిర్మాణంలో కాళోజి ఫౌండేషన్ సభ్యుల సలహాలు, కవులు, కళాకారుల సూచనలు తీసుకోవడం జరిగింది నిర్మాణం పూర్తి చేయడంలో కొంత ఆలస్యం జరిగినా... 90% పనులు బీఆర్ఎస్ హయంలోనే పూర్తి చేయడం జరిగిందని అన్నారు, నిర్మాణ బాధ్యతలు సంస్థలు మారడం వల్ల, కరోనా వల్ల, ఎలక్షన్ కోడ్ వల్ల నిర్మాణం ఆలస్యమైన మాట వాస్తవం అని అన్నారు,మిత్రుడు నాయిని రాజేందర్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని దాస్యం అన్నారుకాంగ్రెస్ చర్యలను ఓపికతో సహనంతో భరిస్తున్నామని అన్నారు,ఉద్యమ సమయంలో ఎన్నో కేసులు, అరెస్టులకు భయపడలేదని అన్నారు, అధికారం ఉన్నా లేకున్నా ప్రజల మధ్య ఉంటామని అన్నారు,ప్రజల తరపున కొట్లాడుతాం ప్రశ్నిస్తామని తెలిపారు,కాళోజీ కళాక్షేత్రాన్ని కవులకు



కళాకారులకు అందుబాటులో ఉంచాలని, వారికి ప్రత్యేక గదులను కేటాయించాలని కోరారు,కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పోలీసులను అడ్డుపెట్టుకొని నడుపుతోందని విమర్శించారు,కాంగ్రెస్ పాలన ఎలా సాగుతోంది అంటే నేను వేసిన శిలాఫలకాలని పగలగొట్టి కొత్త శిలాఫలకాలు వేస్తూ... ఫోటోలకు ఫోజులు కొడుతూ ఫోటోలు దిగుతున్నారు,పశ్చిమ నియోజకవర్గం సరిహద్దులు కూడా ప్రస్తుత ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి కి తెలియదు,అవగాహనా లేకపోతే అవగాహనా తెచ్చుకొని మాట్లాడమని రాజేందర్ రెడ్డిని కోరుతున్నట్లు తెలిపారు,మాజీ కుడా చైర్మన్ యాదవ రెడ్డి ని పట్టుకొని ఎమ్మెల్యే తొర్రి... మొర్రి అని వ్యంగంగా మాట్లాడుతున్నాడు అలా మాట్లాడడం సబబు కాదు..మేము కూడా మాట్లాడాల్సి వస్తది అని,కాలోజీ కళా క్షేత్రం పనులను పనుల పురోగతిని వివరించారు,2009 లో ఇదే కాంగ్రెస్ అధికారంలో ఉందని, కానీ కాళోజీ కళాక్షేత్రానికి గజం జాగా కూడా కేటాయించలేదని విమర్శించారు. కాళోజీకి సముచిక స్థానం కల్పించి హెల్త్ యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టింది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు.కాళోజి కళాక్షేత్రం ప్రారంభం విషయంలో ఇప్పటివరకు కాళోజీ మిత్ర మండలి సభ్యులను ఎందుకు ఆహ్వానించలేదని ప్రశ్నించారు,అనంతరం మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు మాట్లాడుతూ.. వరంగల్ పబ్లిక్ స్కూల్ లో ఆనాడు కాళోజీ జయంతి ఉత్సవాలు చేసి 300 గజాల స్థలం ఇవ్వమని నాటి ప్రభుత్వం ని కోరాము....కానీ ఇవ్వలేదు,నేటి కాళోజీ కళాక్షేత్రం నిర్మాణం.. కరోనా వల్ల కొంత ఆలస్యం అయ్యింది...ప్రస్తుత ప్రభుత్వం, ఇక్కడి స్థానిక నాయకులు రాజకీయాలు చేయకుండా కవులను , కళాకారులను గుర్తించాలి,నయీమ్ నగర్ బ్రిడ్జి ని కాళోజి కళాక్షేత్రం ని వెంటనే ప్రారంభించాలన్నారు ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి , మాజీ కుడా చైర్మన్ యాదవ రెడ్డి , రాష్ట్ర రైతు రుణ విమోచన సమితి మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకులు నాయిమోద్దీన్, రమేష్, సంపత్ రెడ్డి, రవీందర్ రావు, శరత్, వీరు, రాజ్ గోపాల్, మహేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి..

అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్
ఆదివారం రోజునజిల్లాలో బాలసముద్రం కార్యాలయంలో తెలంగాణ ప్రజానాట్యమండలి ముఖ్య కళాకారుల సమావేశం నిర్వహించడం జరిగింది ... గడ్డం రాజనర్సు అధ్యక్షతన జరిగినది ముఖ్య అతిథులుగా ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టేపాక రవి హాజరై మాట్లాడుతూ కళాకారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి తగిన ప్రాధాన్యత కల్పించాలని ఆరోగ్యపరమైన ఇన్సురెన్స్ హెల్త్ కార్డులు ఇవ్వాలని నూతన కళాకారులకు పెన్షన్ ఇవ్వాలని వృధా కళాకారులకు నెలకు 6000 రూపాయిలు పెన్షన్ ఇవ్వాలని బస్సు పాసులు కల్పించాలని కళాకారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు అలాగే హనుమకొండ మహానగరంలో కాళోజి కళాక్షేత్రం వెంటనే ప్రారంభం ఇచ్చి కళాకారులకు తగిన ప్రాధాన్యత కల్పించి ప్రధానంలో జానపద కళాకారులకు అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు అప్పుడున్న టిఆర్ఎస్ ప్రభుత్వం కళాకారులకు అరకొరా ఉద్యోగాలు ఇచ్చి నిమైన కళాకారులను నట్టేట ముంచిందని ఆయన పేర్కొన్నారు ఇప్పుడున్న ప్రభుత్వం అర్హులైన పేద కళాకారులను గుర్తించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు ఒగ్గు కథ సింధు




యక్షగానం పల్లె సుద్దులు జానపద కళాకారులు అనేకమంది పేద కళాకారులు ఉండడానికి ఇల్లు లేక బతకడానికి ఉద్యోగం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన ఆవేదనా వ్యక్తంచేశారు వెంటనే ఈ రాష్ట్ర ప్రభుత్వం పేద కళాకారులను ఆదుకోవాలని ఆయన కోరారు,ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గడ్డం రాజనర్సు కళాకారులు సహాయ కార్యదర్శి పల్లె రామ ఉపాధ్యక్షులు గాద భూషణం కోశాధికారి అంబాల గట్టయ్య కార్యవర్గ సభ్యులు బైరపాక అనిత రాజారాం శిరీష తాటికంటి మమత సుగుణమ్మ భవాని తదితర కళాకారులు పాల్గొన్నారు.

# అంజయ్య చారీని సన్మానించిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు

అక్షరవిజేత,పాపన్నపేట నల్లపోచమ్మ కాలనీ గణేష్ వద్ద ఘంటసాల ఆలపించిన భగవద్గీతను ర్యాకల అంజయ్య చారీ అద్భుతంగా పాటించి అందరి మన్ననలు పొందారు. భగవద్గీతను ఆలపించిన అంజయ్య చారీని శాలువాతో శ్రీ నల్లపోచమ్మ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు కల్లేటి సంగమేశ్వర్, అనిల్ కుమార్, సందీప్,ప్రదీప్, సుధాకర్, శ్రీనివాస్ చారీ, సత్యనారాయణ, అరవింద్ చారీ తదితర సభ్యులు ఘనంగా సన్మానించారు.



# పి ఆర్‌టియు టి ఎస్ మండల అధ్యక్షునిగా ఎంపిక పట్ల హర్షం.



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :తుంగతుర్తి మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో పి ఆర్ టి యు టి ఎస్ మండల నూతన అధ్యక్షునిగా పాటి సుధీర్ రెడ్డిని నియామకం జరిపినట్లు పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు జ్యోతుల చంద్రశేఖర్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుజ్జ భాస్కర్ సహకారంతో నియామకం జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పిఆర్టియుటిఎస్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. నూతన మండల కమిటీలో ప్రధాన కార్యదర్శిగా పోతరాజు చంద్రశేఖర్ అసోసియేట్ అధ్యక్షులుగా బాణాల సంతోష్ మహిళా ఉపాధ్యక్షురాలుగా ఎలిజబెత్, మహిళా కార్యదర్శిగా శ్రీదేవి కార్యదర్శిగా రఘుపతి లు నియామకం జరిగినట్టు పేర్కొన్నారు. రాష్ట్ర జిల్లా మండల పిఆర్టియు టీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# భీమ్‌గల్ పట్టణంలో దొంగల హల్ చల్



అక్షర విజేత మోర్తాడ్ : ఇటీవల దొంగలు దేన్నీ వదలడం లేదు. అగ్గిపుల్ల, సబ్బు బిల్లా కాదేది కవితకు అనర్హం అన్న శ్రీ శ్రీ మాటలు గుర్తుకు వస్తున్నాయి. దొంగలకు తాళం వేసిన ఇండ్లు, బడులు, గుడులు ఏవి చాలడం లేదనిపిస్తోంది. గత వారం క్రితం పట్టణం లోని ప్రభుత్వ స్కూల్ లో చొరబడిన దొంగలు పాఠశాల లోని ఫర్నిచర్ ధ్వంసం చేశారు. బీరువాలో ఉన్న చిల్లర ఎత్తు కెల్లారు. తాజాగా మజీద్ వద్ద ఉన్న నిఖిల్ కిరాణం షాప్ షట్టర్ ధ్వంసం చేసి షాప్ లోకి చొరబడ్డారు. షాప్ లోని చిల్లర డబ్బులు ఎత్తుకెల్లినట్టు షాప్ ఓనర్ దేవరశెట్టి రాజ ప్రసాద్ పోలీసులకు పిర్యాదు చేశారు. పిర్యాదు స్వీకరించిన పోలీసులు దొంగతనం జరిగిన తీరును పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు. దొంగల అలజడి పట్టణ ప్రజల్లో ఆందోళన కలిగిస్తుంది. ఇప్పటికైనా పోలీసులు రాత్రి వెళల్లో గస్తీ నిర్వహించలని పట్టణ .ప్రజలు కోరుతున్నారు.

# ప్రజావాణి 11కు వాయిదా



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో మహాత్మ జ్యోతిబా పూలే ప్రజాభవన్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 11వ తేదీకి వాయిదా వేశారని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అర్జీలను స్వీకరించేందుకు ప్రతీ మంగళవారం, శుక్రవారం రాష్ట్ర స్థాయిలో ప్రజావాణి నిర్వహిస్తున్న విషయం తెలిసిందేనన్నారు. అయితే ఈ నెల10న ప్రజాభవన్లో 16వ కేంద్ర ఆర్థిక సంఘంతో ముఖ్యమైన సమావేశం జరుగనున్న నేపథ్యంలో మంగళవారం నిర్వహించాల్సిన ప్రజావాణిని బుధవారానికి మార్చినట్టు ప్రజా పాలన ప్రత్యేక అధికారిణి దివ్య తెలియజేశారని అన్నారు. కావున జిల్లా ప్రజలు ఈ మార్పును గమనించాలని కలెక్టర్ కోరారు. కాగా, జిల్లా స్థాయిలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని అన్నారు.

అక్షర విజేత

## పాపన్నపేటలో కొలువుదీరిన వినాయకుడు



నవయువసేవా సంఘం ఆధ్వర్యంలో గణేష్ కు విశేష పూజలు

**అక్షరవిజేత, పాపన్నపేట** మండల కేంద్రమైన పాపన్నపేటలో నవయువ సేవా సంఘం ఆధ్వర్యంలో వినాయకుడు కొలువులు దీరారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా విగ్నేశ్వరుని ఏర్పాటు చేశారు. ఆదివారం సాయంత్రం వినాయకునికి వేద బ్రాహ్మణ పండితుల మధ్య నిర్వాహకులు, నవ యువసేవ సంఘం సభ్యులు ప్రత్యేక విశేష పూజలు నిర్వహించారు.

## వినాయక మండపాలను సందర్శిస్తూ తగు సూచనలు

గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి ,గజ్వేల్ సిఐ సైదా




**అక్షర విజేత గజ్వేల్ :**గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శిస్తూ మండప ఆర్గనైజర్లు కార్యవర్గ సభ్యులకు పోలీస్ డిపార్ట్మెంట్ తరపున తీసుకుంటున్న చర్యల గురించి తెలియపరుస్తూ మండపాలను సందర్శిస్తున్న, గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి ,గజ్వేల్ సిఐ సైదా ఈ సందర్భంగా ఎసిపి పురుషోత్తం రెడ్డి,మాట్లాడుతూ ఆనందోత్సవాల మధ్య ఉత్సవాలు జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు ఇవ్వకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులకు సంబంధించిన నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏ చిన్న సమస్య ఉన్న ఆ డిపార్ట్మెంట్ అధికారికి ఫోన్ చేసి తెలపాలని సూచించారు. వినాయక మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రులు జరుపుకోవాలని సూచించారు.

## గౌడ సంఘం మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రేఖ గౌడ్ కు ఘన సన్మానం

**అక్షర విజేత గజ్వేల్ :**గౌడ సంఘం మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రేఖా గౌడ్ జన్మదినం సందర్భంగా ఆదివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో గౌడ సంఘం నాయకులు వివిధ పార్టీల నేతలు అభిమానులు రేఖ గౌడ్ కు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే యాదాద్రి భువనగిరి జిల్లా పెద్దిరెడ్డి గూడెం లో సాయిలు గౌడ్ గంగాధర్ గౌడ్ ఆధ్వర్యంలో రేఖ గౌడ్ కు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రేఖ గౌడ్ మాట్లాడుతూ నా మీద అభిమానంతో నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, గౌడ సంఘం అభివృద్ధి కోసం నా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మోకుదెబ్బ ఆధ్వర్యంలో గౌడ సమాజానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు.



## నల్ల పోచమ్మ కాలనీలో గణనాథునికి ఘనంగా పూజలు

**అక్షరవిజేత, పాపన్నపేట** నల్లపోచమ్మ కాలనీ లో గణనాథుడు ఘనంగా పూజలు అందుకున్నారు. భాద్రపద శుద్ధ వినాయక చవితి పర్వదినం సందర్భంగా శ్రీ నల్ల పోచమ్మ కాలనీ లో ఏర్పాటు చేసిన ఉత్సవ మండపంలో విగ్నేశ్వరుని ప్రతిష్టించారు. ఉత్సవ మండపం నుండి నుండి కాలనీ సభ్యులంద భక్తులు భారీ ఊరేగింపుగా శ్రీ నల్లపోచమ్మ దేవాలయానికి వెళ్లారు. అక్కడ నల్ల పోచమ్మ అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి గణేష్ విగ్రహాన్ని డప్పు చప్పుళ్ళు, భాజాబజంత్రీల మధ్య భారీ ఘన స్వాగతం పలుకుతూ, గణేష్ మహరాజ్ ను ఉత్సవ మండపానికి తీసుకొచ్చారు. వేద బ్రాహ్మణ పండితులచే ప్రత్యేక పూజల మధ్య ప్రతిష్టించి విశేష పూజలు నిర్వహించారు. వినాయక ఉత్సవం ఉత్సవ మండపం వద్ద భక్తుల భజనలు, చిన్నారుల బొజ్జ గణపయ్య గీతాలతో నృత్యాలతో అలరించారు. గణపతి విగ్రహాదాత మార్గం రాములు మొదటి రోజు విగ్నేశ్వరునికి విశేష పూజలు నిర్వహించారు. వేద బ్రాహ్మణ పండితులు రవి ఆధ్వర్యంలో విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహించగా, భక్తిశ్రద్ధలతో కాలనీవాసులు భక్తులు బొజ్జగణపయ్య ను దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. విగ్నేశ్వరుని సన్నిధిలో కాలనీకి చెందిన ఉత్సవ కమిటీ అధ్యక్షులు అనిల్,



కోశాధికారి సందీప్, సభ్యులు ప్రదీప్, మణిందర్, అరవింద్ చారి తదితరులు భక్తుశ్రద్ధలతో కంకణాలను కట్టుకున్నారు. గణేష్ ఉత్సవ కార్యక్రమాల్లో నల్ల పోచమ్మ కాలనీ ఉత్సవాల నిర్వహణ కమిటీ ప్రతినిధులు కల్లేటి సంగమేశ్వర్, కొత్త వంశీకృష్ణ, మార్గం రాములు, అనిల్ కుమార్, సుధాకర్, సందీప్ ,ప్రదీప్, ప్రవీణ్, రమేష్,శ్రీనివాస్, భరత్, చైతన్య, సాయి, రాజశేఖర్, మల్లేశం, సత్యనారాయణ, అంజయ్య చారి,యాదగిరి,అరవింద్ చారీ, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. విగ్నేశ్వరుడికి ఆదివారం సాయంత్రం శివలింగం దంపతులు, బాలరాజు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కళాకారులను మోసం చేసిన గత పాలకులు...

9ఏళ్లుగా నిలిచిపోయిన కాలక్షేత్రం

9నెలల్లోనే వైభవం తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది...

పేపర్లకే పరిమితమై, అమలుకు నోచుకోని పనులు

గత ప్రభుత్వ హయాంలో...

గతపాలకులు పిల్లలర్లకు పరిమితమైన

కాళోజి నిర్మాణం...

త్వరగతిన 45కోట్ల నిధులు కేటాయించి

పనులను వేగవంతం చేసినం...

- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని...

- అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్

కమిషన్ల కోసం అభివృద్ధికి ఆటంకంగా నిలిచి, కబ్జాలు చేస్తూ మహానగరాన్ని భ్రష్టు పట్టించి అన్ని తానై చేసి నేడు చిలకపలుకులు పలికే మాజీ ఎమ్మెల్యేకి మహానటుడు అవార్డు ఇవ్వాలని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ కాళోజీ కళాక్షేత్రం గత పాలకుల చేతుల్లో కమిషన్ల కక్కుర్తి కోసం జాప్యం చేసి తొమ్మిది ఏళ్లు గడిపారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 8 నెలలలోపు ప్రారంభానికి సిద్ధం చేశామని అన్నారు. 95 కోట్ల నిధులు కేటాయిస్తూ గత ప్రభుత్వం చెప్పినప్పటికీ కేవలం 10 కోట్ల నిధులు అందించి పనుల నిర్మాణానికి జాప్యంగా నిలిచారు. నిర్మాణంలో దీన స్థితిలో ఉన్న కాళోజి కళక్షేత్రానికి నేడు పునర్ వైభవం తీసుకువచ్చామంటే ఇది కేవలం మా కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రుల యొక్క సహకారంతోనేనని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడు నెలలు పార్లమెంటు ఎన్నికల్లో గడిచిపోయినప్పటికీ మిగిలిన సమయంలోనే యుద్ధ ప్రాతిపదికన పనులను వేగవంతం చేశామని రోజువారీగా 380 మంది కూలీలు నిత్యం పనులలో పాల్గొన్నారు. నిర్మాణ పర్యవేక్షణ పట్ల రాష్ట్ర మంత్రివర్యులు,నగర మేయర్,కూడా చైర్మన్, జిల్లా కలెక్టర్, కమిషనర్ మేమందరం ఎప్పటికప్పుడు పర్యవేక్షణలు చేశామని పేర్కొన్నారు.నయీమ్ నగర్ బ్రిడ్జి నిర్మాణం పట్ల పక్క నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు కనబడుతుంది. పదేళ్ల మీ ప్రభుత్వ హయాంలో రోజూ నయీమ్ నగర్ బ్రిడ్జి మీదనుంచి వెళ్లిన మీకు ఏ రోజైనా ఇది నిర్మాణం చేపట్టాలని కనిపించలేదా. కాంగ్రెస్ ప్రభుత్వం కవులను కళాకారులను గౌరవించుకోవాలని కాళోజి కళాక్షేత్ర నిర్మాణ పనులను వేగవంతం



చేశామని అన్నారు. అభివృద్ధికి ఏ రోజు నేను ఆటంకం కాదని గత ప్రభుత్వ హయాంలో కేవలం పేపర్లకే పరిమితం చేసిన బ్రిడ్జ్ పనులను నేను శాసనసభ్యుడిగా గెలిచిన వెంటనే ముఖ్యమంత్రి గారి దగ్గర ప్రత్యేక శ్రద్ధతో నిధులను కేటాయించుకొని, పనులకు టెండర్లు పిలిచి నిర్ణీత సమయంలో ప్రజలకు అందుబాటులో తీసుకురావడం జరిగిందని అన్నారు. 15 ఏళ్లుగా మీరు చేసిన అభివృద్ధి ఎంత గడిచిన తొమ్మిదేళ్లలో నేను చేసిన అభివృద్ధి ఎంత అని నియోజకవర్గ ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. మేధావిగా ఉద్యమకారుడుగా ప్రతి చోట పేరు చెప్పుకుంటూ కాళోజి నిర్మాణ నిధులకు నీ కమిషన్ కక్కుర్తి బయటపడింది.హైదరాబాద్ సచివాలయంలో ముఖ్యమంత్రి, మంత్రులు,అన్ని శాఖల అధికారుల నేతృత్వంలో సమీక్షా చేసి, కాళోజి కళక్షేత్ర నిర్మాణం పై విజిలెన్స్ ఎంక్వయిరీ వేయడం జరిగింది అని గుర్తుచేశారు.మాజీ ఎమ్మెల్యే గారికి మహానటకిరీటి అవార్డు ప్రధానం చేయాలనీ ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకంగా కోరుతానని ఏద్దేవా చేశారు.మీ నాయకుడు కేటీఆర్ కాళోజి ప్రారంబానికి వచ్చి పనులు ఏమి జరగలేదని వెనుతిరిగిన సంఘటన గుర్తుకు లేదా.కవులను, కళాకారులను, ఉద్యమకారులను మోసం చేస్తూ, 15ఏళ్ళు పబ్బం గడిపిన నీచ చరిత్ర నీది, గెలిచినా నాటి నుంచి నిత్యం ప్రజల మధ్యే ఉంటూ, ప్రజల సమస్యలను నా సమస్యలుగా భావిస్తు వెళ్తున్న తీరు నాది అని అన్నారు.గతంలో మీ నాయకుడిని(ముఖ్యమంత్రి )కలవాలంటే ఎమ్మెల్యే లు సైతం ఏన్నో అవస్థలు, అవమానాలు ఎదుర్కొన్నారు, నేడు ప్రజా ప్రభుత్వ హయాంలో ప్రతి సామాన్యుడికి మా ముఖ్యమంత్రి అందుబాటులో ఉంటున్నారు. ప్రజల సమస్యలను వింటున్నారు. శిలఫలకాల కోసం ఆరాటం లేదు, ప్రజల అభివృద్దే పెద్ద పేరు అని అభివర్ణించారు. కేవలం మీ అసమర్థ పనితనం బయటపడుతుందని అక్కసుతో ఈ రోజు మీడియా ముఖంగా జారుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రేపటి ముఖ్యమంత్రి గారి పర్యటన భారీ వర్షాల నేపథ్యంలో రేపు కేంద్ర ఆర్థిక శాఖ అధికారుల పర్యటన నేపథ్యంలో వాయిదా వేయడం జరిగిందని, త్వరలో ముఖ్యమంత్రి పర్యటన వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.ఈ సమవేశంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విజేత దీప్తి జీవన్‌జికు కోటి రూపాయలు నగదు

- గ్రూప్- 2 స్థాయి ఉద్యోగం..

- వరంగల్ నగరంలో 500 గజాల స్థలం..

- సీఎం కు ధన్యవాదములు తెలిపిన ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు, గ్రామస్తులు...

**అక్షర విజేత హన్మకొండ బ్యూరో చీఫ్** పారా ఒలంపిక్స్ కాంస్య పతాక విజేత దీప్తి జీవన్ జీ కి కోటి రూపాయల నగదు పురస్కారాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దీనితోపాటు ఆమె జీవన భృతి కొరకు గ్రూప్ 2 ఉద్యోగాన్ని ఆమెకు కల్పిస్తూ ప్రభుత్వము నిర్ణయం తీసుకుంది అంతేకాకుండదానితో పాటు



500 గజాలఇంటి స్థలాన్ని కేటాయించారు.ఆమె కోచ్ ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్ కు 10 లక్షల నగదు పురస్కారాన్ని ప్రభుత్వం ప్రకటించింది.తెలంగాణ ఆణిముత్యమైన దీప్తి జీవన్ జీకి నగదు పురస్కారం ఉద్యోగము తోపాటు ఇంటి స్థలానికి కేటాయించడం ఆమె కోచ్ రమేష్ బాబుకు నగదు పురస్కారం ప్రకటించడం పట్ల తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేన రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పారా అథ్లెట్ దీప్తి జీవన్ జీ తెలంగాణ యువతకు క్రీడాకారులకు ఆదర్శప్రాయం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వము ఆమెను సముచితంగా గౌరవించడం బావి క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తుందని శివసేనారెడ్డి అన్నారు.